*If it's not twelve or eight?*
*An illicit pang to two*
*Will simply have to wait!*

*Happier is the cat*
*Who need not live in awe;*
*Of a tyrant watch*
*Imprisoning his paw!*

*Who grows fat as the moon?*
*Though the moon at times grows thinner,*
*Unlike the cat who knows*
*It's always time for dinner!*



# A MOURNING SOUL

*Jijo Jose, RA -13*



*It was an auspicious day, so green and gay.*
*A red-letter day for all Indians : the REPUBLIC DAY!*
*Suddenly death appeared in the form of an earthquake.*
*In the mess I stumbled and over me fell my house.*

*For hours I laid in the rubble breathlessly.*
*I searched all around for the members of my family.*
*I waited fearfully in the darkness all alone.*
*Under the weight of big pillars crushing my every bone.*

*My hands outside, I waved for help.*
*But none cared for my bruised body in such a big heap.*
*Then felt someone touching my frozen hand.*
*Mercilessly he cut it off to steal my wristwatch!*

*Now, I'm dead and my soul from this world departed.*
*But I can see on the earth, things I never imagined.*
*There I saw that thief doing relief work,*
*So my soul is puzzled if the worldly life is a joke!*

***If you see a man without a smile, give to him one of your smiles.***

***When it is raining, the best thing you can do is to let it rain.***

***In love's service, even broken hearts will do.***

# TIME IS PRECIOUS!

**Subhakar Nalluru,** NO - 18



*To realize the value of one year,*
*Ask a student who has failed in exams.*
*To realize the value of one month,*
*Ask a mother who has given birth to a premature baby.*
*To realize the value of one week,*
*Ask an editor of a weekly.*
*To realize the value of one day,*
*Ask a daily wage labourer.*
*To realize the value of one hour,*
*Ask the lovers who are waiting to meet.*
*To realize the value of one minute,*
*Ask a person who missed the train.*
*To realize the value of one second,*
*Ask a person who has survived an accident.*
*To realize the value of one milli-second,*
*Ask a person who has won a Silver in Olympics.*



# IDENTITY CRISIS

**Koushal Dutt,** NO - 13

*Break my insides*
*Swallow my pride;*
*Everyone knows that there's nothing to hide,*
*If nobody likes me, then, I must be right!*
*Wish you knew just what to say;*
*Cannot always get your way!*
*If nobody likes me, then I can't like me myself.*

*Kick me, strike me;*
*Make me like me;*
*Devour me, chew me;*
*Eat right through me,*
*If nobody likes it, then I can't like it myself*
*Then, is there nothing else left?*

# Awake Oh! Youth

*Dominic D'silva, II BA (Lit)*

"The land where humanity has attained its peak in gentleness, purity, and calmness; above all, the land of introspection and spirituality - It is India," says Swami Vivekananda. I, indeed, am proud to be called an Indian for its refulgent charm, cultural glory and eternal ethics. As a son of Punya Bhumi, I must accept the attested facts, too, that this sacred land is being gradually destroyed due to regionalism, casteism, violence, terrorism, insurgency, etc. Are these humiliating and ignoble reasons for which our freedom fighters and charismatic leaders struggled? Is it the same India where wisdom made its home? We must ask if India is the same today?

India, in the twenty first century, is turning into a refuge for corrupt politicians, a safe abode of terrorists and a podium to breed communal tension. Is it plausible to build the annihilated and distorted India into an Utopia? Yes, it is feasible, but not in the hands of politicians, leaders, parents, but rather in the hands of energetic and enterprising youth of today. They are the future pillars and arbiters of this blessed land.

A teacher is the ultimate resource and cause for moulding and shaping the temperament of a student. An engineer becomes an apparatus in uniting the islands of North and South by a bridge. As teachers and engineers, youth too mature into genuine admirers and animators to make a nation prosperous and free of anti-national forces. " Youth is the season of hope, enterprise and energy to a nation as well as an individual," says W.R.Williams. Gazing into the world history, we perceive that at every age, the youth was challenged and confronted with great tasks. Difficulties, discouragements, discomforts, inconveniences and hardships did not make them powerless, but rather there were always smiles of success and contentment of achievements. Youth are the future builders of the Nation. Their duty in the present is proper to the future. They should be well-equipped mentally, morally, emotionally and physically.

We, the youth of a challenging millennium, have greater responsibilities in bringing about a social order in our society which would become "a bench mark." The time and the need has come to demonstrate the dormant talents of ours in the service of our countrymen. The biggest problem which India faces today is concerning the unity and stability of the Country. Social problems in our Country are common and as many as the stars in the sky. Among them, communalism and immorality shake the roots of unity and culture of this Blessed Land.

The understanding of the present chaotic scenario of Indian society demands that the earnest youth be more authentic, more dedicated and more loyal in building the future India. Let there be a second freedom struggle to free the Country, if you wish to witness once again the land of spirituality, peace and prosperity. The need for revolution, resolution and reconstruction has arrived. Awake Oh, Youth! to achieve the chores of bravery and fearlessness. Let not your light be wasted in ignorance but it must become the guiding light of the Nation.

*Where the mind is without fear and the head is held high,, Where knowledge is free,*
*Where the world has not been broken up into fragments by narrow domestic walls,*
*Into that heaven of freedom, My Father, Let my Country awake!*

*- Rabindranath Tagore.*



# AIMING GREAT

**B. Vijaya Chandra, MET - 2**

Thinking of going abroad, of civils ??? Think of those ambitious young men & women who have made it to them with determination. Don't say, "But that's in the future." The future is NOW!

The future is made up of equal parts of opportunities, excitement & risk. Love, esteem & recognition are the main elements in youth. In today's studious, competitive world, if one has to withstand the stress, the only principle one must remember is " Survival of the Fittest." If you are the fittest, the world is after you.

Most of us, sometime or other, feel depressed by failure. But that is just a step to success. Nothing can stop us from reaching the top, if we are determined to do it. So it is time to think about your career. A mere traditional degree does not help one much. The world out there is a highly competitive one. To be successful in it, one should have a very high degree of skills and abilities. But many of us waste our time here, chatting about films and wasting our parents' money. It's all because we don't have a sense of direction; we have not been oriented towards that kind of thinking. Perhaps, I can help you think in that direction:

**Fix your goal** : What do I want to become?

Plan for it : What qualifications / skills /abilities does it call for?

*How can I acquire them?*

*Who can guide me?*

*Work for it : What is my plan of action . . .?*

To meet today's challenges, one also needs leadership qualities, hard work, creativity and adaptability to any situation. "Success lies in doing ordinary things in an extra-ordinary way!"

## THE WOODEN BARREL

It has been said that the wooden barrel is among the greatest achievements of man's inventive spirit. Its construction is a marvel of ingenuity, as it combines great strength with incomparable lightness. The arched arrangement of the staves is ideal for resisting external pressure and is perfection itself as regards transportability. The Chinese with all their ingenuity, had never known about it. When they finally became acquainted with the wonders of the West, the barrel impressed them as a technical miracle. We are accustomed to regard it as a rather prosaic adjunct of modern life, but to the Chinese, it represented the most admirable invention from the Western Civilization !

# A BEE-HIVE

*Collected by Ch. Inna, NCP - 01*



*I shall pass through this world but once;*
*Any good thing, therefore, that I can do,*
*Or any kindness that I can show*
*To any fellow creature,*
*Let me do it now;*
*Let me not defer it or neglect it,*
*For I shall not pass this way again!*

- *Stephen Grellet*





For the flowers that bloom about our feet;
For tender grass so fresh and sweet;
For song of bird and hum of bee;
For all things we hear and see,
Our Father in heaven, we thank thee.

- Ralph Waldo Emerson



I asked for health,
That I might do greater things;
I was given infirmity,
That I might do better things. . . .

I asked for riches, that I might be happy;
I was given poverty that I might be wise.
I asked for power to have the praises of men;
I was given weakness that I might feel the need for God!

I asked for all things that I might enjoy my life;
I was given life that I might enjoy all things.
I got nothing I asked for but everything I hoped for,
Despite myself, my unspoken prayers were answered,
I am, among all men, most richly blessed!

- *Anonymous*

# తెలుగు విభాగం

తెలుగదేలయన్న దేశంబు తెలుగేను
దెలుగు వల్లభుండ దెలుగొకండ
ఎల్లనృపులు గొలువ నెఱుగవే బాసాడి
దేశభాషలందు దెలుగు లెస్స

శ్రీ కృష్ణదేవరాయలు

ఒకడు దేవుడనును, ఒక్క డల్లాయను
ఇంకొకండు పల్కు ఈశ్వరుడని,
పలుకు భేదమయ్యు పరమాత్మయొక్కడే
మనసు కుదురు వలయు మానవునకు

ఉప్పులూరి రామశాస్త్రి

M. Mariyadas, M.Sc
Lecturer in Mathematics
Andhra Loyola College, VIJAYAWADA-8

# ఆస్వాదించేవి

## కవితా ప్రవంతి


| | | |
|---|---|---|
| | కాయకల్ప చికిత్స - సంపాదకీయం | డా.చల్లా శ్రీరామచంద్రమూర్తి |
| 1 | ప్రేమ | D. రాజేశ్వరరావు |
| 2. | జాన్సువరీ ఫస్ట్ | M.S.V. వినోద్ కుమార్ |
| 3. | స్నేహబంధం | K. సుభాష్ చంద్రబోస్ |
| 4. | కార్గిల్ వీరుడు | K. రాయన్న |
| 5. | ఓ మిల్లీనియమా! | D. లూర్థురాజు జోయ్ |
| 6. | కంప్యూటర్ కన్న మేథ మిన్న | G. ఆనందబాబు |
| 7. | ఎవరికి కావాలోయ్ | D. సూర్య మానుష్ |
| 8. | అమ్మ ఆలాపన | G. పవిత్రబాబు |
| 9. | తీరని కోరిక | D. రాజు |
| 10. | జయం జయం | G. అంకమ్మరావు |
| 11. | ఆంధ్ర లొయోలా కళాశాల | B. రాజశేఖర రెడ్డి |
| 12. | తెలుసుకోండి | Ch. శివనాగేశ్వరరావు |
| 13. | ట్రైన్ లైఫ్ | M. రవీంద్రనాద్ |
| 14. | ఓ కవీ! ఒకసారి ఇటు చూడు | M. హృదయరాజు |
| 15. | లోకమంతా ఒక్కటే | B. ప్రవీణ్ కుమార్ |
| 16. | కారం కారం | హర్షద్ |
| 17. | సాగే జవాను | S. రజనీకాంత రెడ్డి |
| 18. | అమ్మ | I. రూప |
| 19. | మన ధ్యేయం | B. జగన్ మోహనరావు |
| 20. | చదువు | P.L. ప్రవీణ్ |
| 21. | ఊహా లోకంలో . . . | P. ఆల్‌ఫోన్స్ లెగోరీ |
| 22. | చెదరిన కల | K. రాయన్న |
| 23. | మా కళాశాల | M. రవీంద్రనాద్ |
| 24. | నిన్ను చూశాకనే | N. సురేష్ |
| 25. | గోతికాడ నక్కలు | N. కుమార్ రాజ |
| 26. | ప్రేయసీ . . . | J.V.N.B. అశోక్ |
| 27. | రూపాయి | R. అనీల్ కుమార్ |
| 28. | వేచి చూద్దాం | P. మారుతి రామిరెడ్డి |
| 29. | పేదవాళ్ళు | P. రాజేష్ వర్మ |
| 30. | అందం | A. దుర్గా గణేష్ రెడ్డి |
| 31. | అక్షర సత్యం | B. రాజేంద్ర |
| 32. | ఓ మనిషీ ! నీ జ్ఞానం ఎక్కడ? | Ch. ఇన్నా |
| 33. | నేస్తమా ! | M. సాయి కుమార్ |




34. నేటి హైందవ దేశం — పాదర్తి జీవన్ కుమార్
35. కదలిరా, ఓ యువతా! కదలిరా! — సాంబశివరావు గడ్డం
36. కారంతో 'చమత్' కారం — S.S. శ్రీకాంత్
37. సాయం అందించు — N. కుమార్ రాజు
38. ప్రేమ - కాటు — P. సువర్ణరాజు
39. అస్తమించని ఫాదర్ మాథ్యూ — G. ఆనందబాబు
40. లొయోలా — A. దుర్గాగణేష్ రెడ్డి
41. లైఫ్ మాథమేటిక్స్ — M.V. జగన్ మోహనరావు
42. హృదయం లేని ప్రియురాలు — N. కుమార్‌బాబు
43. A B C D ల నిరుద్యోగి — M. సంతోష్ చందర్
44. ఈ వారం మార్కెట్ ధరలు — K. సురేష్ బాబు



## కథా విపంచి - వ్యాసతోరణం

45. మంచితనం — G. మురళీమనోహర్
46. మాతృదేవోభవ — K. అంజయ్య
47. కా'లేజీ' — N. శైలజ
48. నా ప్రియ భారత దేశం — N. రమేష్
49. స్నేహం — A. సురేఖ
50. మీ చేతి వ్రాతను గురించి . . . — R. ప్రవీణ్ కుమార్
51. I.T. రంగంలో కొత్త 'మంత్రం' - ఇ. లెర్నింగ్ — J. ప్రసాద్
52. ప్రకృతి - గురువు — G. వేణు రత్నకుమారి
53. N.S.S. సేవలు — Ch. సురేష్
54. అమ్మ — P.V. బాలసుబ్రహ్మణ్యం
55. ప్రేమకోసం - సినీ మషాలా — V. సత్యనారాయణ
56. అష్టావధానం — నారాయణమ్ సురేష్ బాబు
57. 'పారిజాతాపరహణం' నాడు - నేడు — డాక్టర్ గుమ్మా సాంబశివరావు
58. నేలమట్టమైన జనవాసాలు — డాక్టర్ చల్లా శ్రీరామచంద్రమూర్తి

## కలగూర గంప



59. 4 గురించి నాలుగు మాటలు — M.S.V. వినోద్ కుమార్
60. చరిత్ర పుటల్లో జనవరి 26 — K. కిశోర్ బాబు
61. చిలిపి ప్రశ్న - కొంటె జవాబు — G. రాజేష్
62. నవ్వుకుందాం — R. వరప్రసాద్
63. నవ్వుకు వేళాయెరా — K. సురేష్ బాబు
64. నవ్వు నవ్వించు — K. త్రినాథ్ కుమార్
65. నవ్వుల హరివిల్లు — D. రాజేష్
66. నవ్వితే నవ్వండి — P. కిరణ్ కుమార్
67. వ్యంగ్య వీచిక — G. రాజేష్
68. 45 సంగతి — M.S.V. వినోద్ కుమార్

# కాయకల్ప చికిత్స

డాక్టర్ చల్లా శ్రీరామచంద్రమూర్తి
తెలుగు శాఖ



తాళలేని వేదనతో సతమతమవుతున్న రోగికి సరిపడే సరైన మందులిచ్చి, కావలసినంత ధైర్యాన్ని నూరిపోసేవాడు ఆనాటి వైద్యుడు. తన వృత్తికి కావలసిన మూలికల్ని శిష్యుల చేత సేకరింపజేసి, నూరించి మందు గుళికలుగ, రసాయనాలుగ రూపొందించి రోగులకు పంపిణీ చేస్తుండేవాడు. అతడు ఆ రోగి కుటుంబానికి 'జీవన' దాత. అందుకే "వైద్యో నారాయణో హరిః - వైద్యుడు సాక్షాత్తూ నారాయణ స్వరూపుడే" అనేవారు. ఈ తతంగాన్ని 'కాయకల్ప చికిత్స' అని ప్రాచీన కాలం నుండి వాడుకలోకి వచ్చింది.

"జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసి" అని ప్రపంచ మానవాళికి వాల్మీకి మహర్షి చాటి చెప్పాడు. జన్మనిచ్చిన తల్లి మాతృభూమి, స్వర్గం కన్న మిన్న. ఈ వరుస క్రమంలో చెప్పుకోదగినదే మాతృభాష. జనని, జన్మభూమి, మాతృభాష. జన్మనిచ్చిన తల్లిని ఆదరించనివారు అరుదు. జన్మభూమిని గౌరవించనివారు కూడా తక్కువ శాతమే. కాని మాతృభాషను అభిమానించని వారు మాత్రం ఎక్కువ శాతం మంది ఉన్నారనడం సాహసం కాదు. తెలుగు గడ్డపై పుట్టి జీవిస్తున్న మనం తెలుగు భాషను మాట్లాడాలంటేనే చిన్నతనానికి లోనవుతున్నాం. తెలుగు భాషను నేర్చుకోవడానికి, తప్పులు లేకుండా కనీసం ఉత్తరం ముక్కైనా వ్రాయడానికి ముందుకు రాలేకపోతున్నాం. తెలుగు మాధ్యమంగా పది సంవత్సరాలకు పైగా చదివిన విద్యార్థులెందరో వ్రాస్తున్న వ్రాతల్ని పరికిస్తే తప్పులు దిద్దడానికి చాలా సమయం పడుతుంది. విద్యార్థులు వ్రాస్తున్న దోషాల్ని అనేక పర్యాయాలు సరిదిద్ది ప్రత్యేకంగా వారి దృష్టికి తీసుకువెళ్ళినా 'కుక్క తోక వంకర' చందంగానే ఉంటున్నది.

దీనికి కారణాలు అన్వేషిస్తే :

తరగతి గదిలో ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలు శ్రద్ధగా వినకపోవడం, సరిదిద్దిన దోషాల్ని మనసుకు పట్టించుకోకపోవడం, తప్పులు వ్రాసినా పరీక్షల్లో ఉత్తీర్ణులం కాగలమనే ధీమా మాతృభాష పట్ల కొరవడుతున్న ఆదరణ. ఇందులో చివరి కారణం క్షమించరానిది. మన దేశంలో మాతృభాష పట్ల అభిమానం తగ్గుతున్న ప్రాంతం మన రాష్ట్రమే. తెలుగువారి కీర్తిని నలు దిక్కులకు చాటిన శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు, అమరజీవి పొట్టి శ్రీరాములు, ప్రముఖ తాత్త్వికవేత్త జిడ్డు కృష్ణమూర్తి, శ్రీపాద, విశ్వనాథ, రాళ్ళపల్లి, గురజాడ, శ్రీశ్రీ,

దేవులపల్లి, జాషువ వంటి మహనీయులు మనకు ఆదర్శప్రాయులు. తెలుగు భాషను చిన్న బుచ్చినచో ఆంధ్ర మాతకు వన్నెలు తగ్గించినట్టే. తెలుగు భాషలోని తీయందనాన్ని మన ప్రాచీనులు వేనోళ్ళ కొనియాడారు. "దేశ భాషలందు తెలుగు లెస్స" అన్న రాయలవారి నానుడి ఆ కోవలోనిదే.

తెలుగు మాధ్యమంగా చదివినా, చదవకపోయినా తెలుగులో శబ్ద దోషాలు లేకుండా కనీసం ఉత్తరం వ్రాయగలిగే ఆత్మ విశ్వాసాన్ని యువత పెంపొందించుకోవాలి. అందుకు తగ్గట్టుగా ఆత్మాభిమానంతో మన మాతృభాషను త్రికరణశుద్ధిగా నేర్చుకోవాలి. మాతృభాషలోని మాధుర్యాన్ని మీకు అందుబాటులోని వ్యక్తులచే మీ మనసుకు పట్టేటట్టుగా చెప్పించుకోవాలి. ఆ భాషలోని తీయందనాన్ని, రస రమ్యంగా ఆస్వాదించాలి. మీరందరూ దీనిని ముందు తరాలవారికి అందించాలి. లేకపోతే మాతృదేవతకు అపచారం చేసిన వాళ్ళమౌతాము. అందుకే మన మాతృభాష ఆదరణకై సమాజానికి 'కాయకల్ప చికిత్స' చేయాల్సిన గురుతర బాధ్యత మనందరిపైనా ఉన్నదని గుర్తించాలి.

ఈ తెలుగు విభాగంలో కవితా ప్రవాహం వెల్లివిరిసింది. ప్రేమతో ప్రారంభమైన కవితలు స్నేహ బంధాలుగా మారాయి. దేశ భక్తిని ప్రబోధించాయి. మన ధ్యేయాన్ని తెలియబరచాయి. యువతను కదలి రమ్మంటూ నినదించాయి. కవులలో జాగృతిని రగిలించాయి. లోకమంతా ఒకటేనని ఉద్ఘోషించాయి. గోతి కాడ నక్కలున్నాయని హెచ్చరించాయి. అక్షర సత్యాన్ని చాటి చెప్పాయి. వ్యాసాలు విరివిగా వర్షించాయి. మాతృదేవోభవ, మంచితనం వంటి కథానికలున్నాయి. మీ చేతి వ్రాతను గురించి... అమ్మ, ప్రకృతి-గురువు, కా'లేజి' వంటివి యువతను ఆలోచింపజేస్తాయి. ఐ.టి. రంగంలో కొత్త 'మంత్రం' పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తున్నది. నవ్వులు - పువ్వులు ఆనందానిస్తాయి. ఇందులోని రచయితలందరికీ అభినందన చందనాలు.

- సంపాదకుడు





# కవితా స్రవంతి



## ప్రేమ

స్పందించే మనస్సుకు అందించే అనురాగం ప్రేమ!
అన్నింటికంటే పవిత్రమైనది ప్రేమ!
ప్రాణికోటికి అత్యవసరమైనది ప్రేమ.
ఎవరు జీవించలేక ఉండలేనిది ప్రేమ
శాశ్వతమైనది ప్రేమ
వ్యక్తుల మధ్య స్నేహాన్ని పెంచేది ప్రేమ.
జీవన మార్గంలో ఎల్లప్పుడు జీవించేది ప్రేమ
ప్రకృతి ఆహ్లాదకరమైనది ప్రేమ
క్లిష్టపరిస్థితులలో కరుణించేది ప్రేమ
అశాంతికి చోటు ఇవ్వనిది ప్రేమ
ప్రగతి పథంలో పయనించేది ప్రేమ
మమతానురాగాలకు ప్రతిరూపం ప్రేమ
కుల మత భేదాలు లేనిది ప్రేమ
విశ్వాంతరాళంలో ఎల్లలు లేనిది ప్రేమ
అమృతం కన్నా విలువైనది ప్రేమ
వేలకట్టలేనటువంటిది ప్రేమ
ఉన్నత శిఖరాలను చేరగలిగేది ప్రేమ
విషం కన్నా ప్రమాదకరమైనది ప్రేమ
**ప్రే** అనగా ప్రేమించటం
**మ** అనగా మానవత్వం కలిగి జీవించడం -
అదే **ప్రేమ**



**రాజేశ్వరరావు**

**AC - 50**

## జాన్యువరీ ఫస్ట్



అనాదిగా వస్తూనే ఉన్నది జనవరి ఫస్ట్
రివాజుగా తరిమేస్తూనే ఉన్నాం డిశంబర్ థర్టీఫస్ట్
ఉత్తమ నిర్ణయాలు తీసుకుంటూనే ఉన్నాం
ప్రతీ ఏడాది ఫస్ట్
కానీ అవన్నీ పరమ వేస్ట్
మానవత్వానికి ఎదురవుతూనే ఉన్నది ప్రతీక్షణం టెస్ట్
మానవజాతిని మ్రింగేస్తూనే వున్నది అనుక్షణం క్యాస్ట్
ప్రజాస్వామ్యం అయిపోతూనే వున్నది సదా రోస్ట్
ప్రజల్లో ఎక్కువవుతున్నది పోస్ట్
అడుగడుగనా వుందిగా టెర్రరిస్ట్
ప్రగతికి మిగిలింది అదేగా అరెస్ట్
ఇలా ఆలోచించటం నిజంగా వేస్ట్
నిశితంగా పరికిస్తే
మనీషిగా ఎదిగినవాడే బెస్ట్

***M.S.V. వినోద్ కుమార్***

***RB - 47***



# స్నేహ బంధం



మల్లెకన్న తెల్లనైనది
నక్షత్రం కన్న కాంతిమంతమైనది
తేనె కన్న తియ్యనైనది
వజ్రము కన్న విలువైనది
పాలకన్న శ్రేష్ఠమైనది,
ఎన్నెన్నో జన్మల బంధం
ఎన్నడు వీడని అనుబంధం
ప్రేమను పంచియిచ్చే తియ్యని బంధం
కోపతాపాలకు, ఈర్ష్యలకు తావులేని బంధం ఇదే
స్నేహ బంధం

క. సుభాష్ చంద్రబోస్
*RCP - 11*

# కార్గిల్ వీరుడు

**(కార్గిల్ వీరుడు తన ప్రేయసికి వ్రాసిన చివరి లేఖ)**

ప్రియమైన ప్రేయసీ!
గాలి లేకుండా మనుగడ లేదు
అమ్మ లేకుండా ప్రాణి కోటి
జన్మించలేదు మనలేదు
అమ్మ పెట్టిన గోరుముద్దలు
నాన్న పెట్టిన తియ్యటి ముద్దులు
నీవు నాకిచ్చిన మనసు
అన్ని నాతోనే ఉన్నాయి
అరణ్యమే ఆలయంగా
చంద్రుని చల్లదనమే
అమ్మ హృదయంగా
తుపాకి ధ్వనులే
నా చెలి అందెల సవ్వడిగా
ఊహించుకుంటూ
భరతమాత ముద్దు బిడ్డనై
ముందుకు వేడుతున్నా



మన జాతీయ పతాకాన్ని
ఆకాశంలో ఎగురవేయడానికి
'అమ్మ' పదములోని తియ్యదనం
నాన్న పదములోని వెచ్చదనం
నా ప్రేయసి హృదయంలోని ఆర్ద్రత
నేను రుచి చూశాను
ఏంతోమంది పసికందులు
'అమ్మా' అని పిలవాలని ఆశతో
చూస్తున్నారు
వారి శ్రేయస్సును కోరి
కార్గిల్ కదనాన కొదమ సింహంలా
వెడుతున్నా శత్రు దేశ
వీరుల్ని నిస్తేజుల్ని కావించడానికి
నీ మనసు తిరిగివ్వకుండా
వేడుతున్నానని బాధగా ఉందా?
నీవు పరిణయమాడితే నీ బిడ్డనై
నీ హృదయములోకొస్తా
మరుజన్మంటూ నాకుంటే
భరతమాత ముద్దుబిడ్డనై పుడతా
నా ప్రేయసికి కొడుకునై మారుతా
అమ్మ ప్రేమకు అర్థం చెబుతా



**కె.రాయన్న**
***NC-58***



# ఓ మిల్లీనియమా!

రోజుకు రోజు కాలం మారుతుంది
ఊరుకు ఊరు సంస్కృతి మారుతుంది
మనిషికి మనిషి మనసు మారుతుంది
అనుకున్నదానికంటే ఎక్కువే మారుతున్నాయి

ఈ మిల్లీనియంలో మనకు . . .
యుద్ధంలేని ప్రపంచాన్ని
కల్తీలేని ఆప్యాయతను
కల్మషంలేని అనురాగాన్ని
ద్రోహంలేని స్నేహాన్ని

చల్లగాలి పీల్చే స్వతంత్ర్యాన్ని
పుష్పం యొక్క మకరందాన్ని
చంద్రుని చల్లందనాన్ని
కామాన్ని మించిన యోగాను
జ్వలించే ఒక భావ కవితను
చెదరని ఓర్పును అందరికీ పంచి ఇవ్వాలి

*దాసరి లూర్దురాజు జాయ్*

*NEH - 02*

# కంప్యూటర్ కన్నా మేథే మిన్న

**కంప్యూటర్ . . . కంప్యూటర్ . . .**
**నీ పేరు బాబ్బేజ్ కంప్యూటర్**
**రంగు రంగుల గ్రాఫిక్స్ సృష్టిస్తావ్**
**రకరకాల ఫైల్స్ ఫిక్స్ చేస్తావ్**
**గంటల వర్క్ క్షణాల్లో చేసేస్తావ్**
**రోజుల వర్క్ గంటలో చేస్తావ్**
**గ్రామానికీ తెలిసింది నీ పేరు**
**వధ వధకీ తెలిసింది నీ జోరు**
**నీ ముద్దుపేరు తెలియని వారంటూ లేరు**
**అందరి హృదయాల్ని దోచుకున్న**
**హైటెక్ కాలంలోని హైబ్రిడ్ కల్చర్ మగువని**



**ప్రపంచం అంతా కంప్యూటర్**
**నిద్రలేమిలో కూడా కంప్యూటర్**
**నిన్ను ప్రేమించిన బిల్‌గేట్స్‌ని**
**చేశావు నెంబర్ వన్ కోటీశ్వరుని**
**నేటికి చేస్తావు అందరిని హీరోలుగ**
**రేపటికి చేస్తావు వర్ణింపలేని మెగాస్టార్‌లాగ**
**కాలానుగుణంగా పయనిస్తున్నావు**
**నీకు అసాధ్యమైంది లేదన్నావు**
**నీకన్నా అసాధ్యమైంది మరొకటుంది**
**అదే మనిషి యొక్క మేథ**
**కంప్యూటర్ లోకమా! తెలుసుకో!**
**'COMPUTER' కన్నా మానవుని 'మేథ' గొప్పదని.**

*గాలింకి ఆనందబాబు*

*DET - 11*



# ఎవరికి కావాలోయ్

బాలలు తమతోటి వారి చెలిమి కోరుతారు
భక్తులయిన వారు తమకు ముక్తి కోరుతారు
విద్యార్థులు అవసరమైన వసతి కోరుతారు
యువకులంతా సంసారపు సుఖం కోరుతారు
వృద్ధులింక మనుమళ్ళతో గడపకోరుతారు
మేధావులు సుఖశాంతులు నింపగోరుతారు
ప్రజలంతా అనునిత్యం శాంతి కోరువారే
ఇంతమంది కోరికల్లో ఏది కులభేధం?
ఎంతమంది కోరికలకు ఉందో మత భేదం?
ఎవరయ్యా కుల మతాల పోరు కోరుకునేది?
ఏవరయ్యా రణరంగం కోరుకునేది?
ఏవరికి కావాలయ్యా రక్తపాతమగు రాజ్యం?
అందుకే అతివాదిని నిలదీయండి
పొందు చెరచబోవువాణ్ణి వెలివేయండి



*D. సూర్య మానుష్*

*AO - 24*

# అమ్మ ఆలాపన

కళ్ళు తెరచి, కలను వీడి నిజము చూడు నేస్తం
కుప్పకూలెను కర్మభూమి కీర్తి గోపురం
కల్లోలభరితమయ్యెను కన్నతల్లి హృదయం
కన్నీటి కావేరిమయమయ్యెను తన నయన ద్వయం
కురూపియై మిగిలెను నేడు ఆమె కోమల రూపం
కలసి సేవ చేద్దాం క్షతగాత్రియైన తల్లికి రా నేస్తం

సాధు సుజన జననిగా సకల శతృశోషిణిగా
సర్వజ్ఞాన నిధిగా సిరి సంపదలకు నెలవుగా
శూరుల వీరుల గన్న వీర మాతగా
సుచరిత కలిగి నుతి కెక్కిన అమ్మ
స్వార్ధమనే ఖడ్గంతో తనవారే నిర్దయగా ఖండింప
శోకాత్మురాలై దిక్కులు పిక్కటిల్లేలా విలపిస్తుంది ఈ దినం

గుండె గుండె ఒక మమతల కోవెలగా
గుణనిధియై ప్రతి ఒక్కరూ ఒక గుడి గోపురంగా
గళమెత్తి కన్నతల్లి ఖ్యాతి పాడే గండు కోయిల లాగా
గలగలపారే పుణ్య గంగా ప్రవాహం లా
గత కాలాన గణింప బడ్డ భారత బిడ్డ
గతి తప్పి అవినీతి పాతాళానికి జారిపడి
గతకాల వైభవాలను అంధకారాన పాతిపెట్టే ఈ దినాన

ధర్మ ప్రవచనాలు ప్రతిధ్వనించిన ప్రాంతం
దైత్య రాజుల పాలనయ్యెను ప్రస్తుతం
దశరూపాల దైవం కాలుమోపిన పుణ్య ప్రదేశం
దహింపబడుతుంది మతం అనే మాటల్లో ప్రతి నిత్యం
ధర్మ దేవత నాలుగు పాదాల నడిచిన రాజ్యంలో
ధనం పాలిస్తున్నదీనాడు ఇది అక్షరాల నిజం



**జి. పవిత్ర బాబు**
**NEH - 25**

# తీరని కోరిక

ఓ తామరసకంటీ! నీ మాట తీరును విని
నీ సుకుమారమైన నీ పెదవులు చూచి
నీ మనోహరమైన మోమును గాంచి
నీ యౌవన పరువపు వేడిని చూచి
పరిమళ భరితమైన సుమాల వంటి
నీ ఎదపై నేను
పరుండ కోరితిని ఓ లతాంగీ!
నీ రస రమణీయమైన
యౌవన కాంతులు నాపై
కురిపించు ఓ కోమల కుంతలా!
కాదనకు నా కోరిక - కావవే నన్ను కొంత.



**రాజు డి.**
**AET - 17**

# జయం జయం



మనసా కోరకే నీవు ఘనం
మరి కోరకు నీవు ఇకపై ధనం
ధనం, ఘనం నశింపజేయును నీ మానం
దానికి అతీతమైననాడే జనం పలుకును నీకు జయం

ధనం నీలో పెంచును దానవ గుణం
ఘనం నీలో పెంచును అహంకారం
మానవతా గుణం చేయును నిన్ను మహిపై దైవం
మంచితనం చేర్చును నిన్ను మహనీయుల సాన్నిధ్యం

మానవత్వం లేని మనుషులు మసలే సమాజం
వన్య ప్రాణులు తిరుగాడే మైదానం
మంచితనం మనసున నింపుకున్న మనుషుల మధ్య సహవాసం
వసుధైక కుటుంబ నిర్మాణానికి ఆరంభం

ఆస్తిపాస్తులను కొలవవచ్చు వందలలో వేలలో
అందరిలో నీ గొప్పతనాన్ని చాటవచ్చు పలుబిరుదులతో
అంతేకాని మానవతను కొలిచే కొలబద్ద
మంచితనాన్ని కొలిచే కొలపాత్ర లేదురా నేస్తం



కనుమరుగవును ఈ ధనం ఏదో ఒక క్షణం
నీవు సాధించిన ఘనం ఆపగలదా నీ మరణం
నీ మేలు పొందిన జనం మరువరు నిన్ను ఏ క్షణం
ఈ నిజం తెలుసుకున్ననాడే నీ జన్మకు సార్థకం

ధనంతో గెలవలేవు ఏ హృదయం
ఘనంతో గెలవలేవు ఏ రణం
మంచితనంతో గెలవవచ్చు హృదయం
జనం ఆశీస్సులే నీకు జయం జయం

**అంకమ్మరావు జి., NET - 11**

# ఆంధ్ర లయోల కళాశాల

"ఆం" ధ్రలో వెలసింది ఒక విద్యావనం; అది స్వర్ణం
"ధ్ర" లో చాటుతుంది తన ప్రతిభా వైభవం
"ల" యబద్ధంగా వికసిస్తుంది ఈ విద్యా వనం; విని
"యో" గ్యమైన విజ్ఞాన పుష్పాలను అందిస్తుంది అనుదినం; కో
"లా" హలంగా వినిపిస్తోంది పక్షుల కిలకిలా రావం
"క" లిసి ఉండడమే తెలిసిన విద్యార్థుల సమూహం; క
"ళా" భ్యుదయానికి ఇది ఒక నిలువు టద్దం; వి
"శా" లమైన ప్రదేశములో వికసిస్తుంది ప్రతీదినం; దీనిలో రత్నా
"ల" హారంగా ఉన్నాము మేమందరం.

**బి. రాజశేఖర రెడ్డి**
**NET - 06**



# తెలుసుకోండి



1. ప్రపంచంలోని అత్యంత ధనవంతుడు ఏవరు?

జ. బిల్‌గేట్స్

2. అత్యంత దీర్ఘకాలంపాటు శవపేటికలో ఉన్న వ్యక్తి ఎవరు?

జ. బ్రిటన్‌కు చెందిన గయాఫ్ స్మిత్ 142 రోజులు చెక్క శవపేటికలో సజీవంగా ఉన్నాడు.

3. మోటార్ సైకిల్‌తో నదిని దాటిన సాహస వీరుడెవరు?

జ. 24 ఏళ్ళ సాహసవీరుడు చొవాహ్యు చైనా ఎల్లోరివర్ ను మోటార్ సైకిల్ తో దాటాడు.

4. సుదీర్ఘ కాలం కిస్సింగ్?

జ. ఇజ్రాయెల్‌కు చెందిన డ్రోర్‌అరోజ్, కార్మిట్‌జుబేరా అనే జంట 30 గంటల 45నిమిషాలు ముద్దులతో మునిగితేలారు.

5. 506 ఏండ్లు జైలుశిక్ష ఎవరికి విధించబడింది?

జ. దక్షిణాఫ్రికాలో 16 మందిని హత్య చేసినందుకు 31 ఏండ్ల త్వాలా అనే వ్యక్తికి 506 ఏండ్లు జైలుశిక్ష విధించబడింది.

6. 10 సార్లు ఏవరెస్టు అధిరోహించిన వ్యక్తి ఎవరు?

జ. అప్పాషెరా అనే గూర్ఖా 10 సార్లు ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించాడు.

7. ప్రపంచంలో అత్యంత ఎత్తులో ఉన్న హోటల్ ఏది?

జ. షాంగైలో 1999 ఆగస్టులో ప్రారంభించబడిన గ్రాండ్ హయత్ హోటల్ 83 అంతస్థుల భవనంలో పై 35 అంతస్థులలో 421 మీ. ఎత్తున ఉంది.

8. అతి చిన్న వయసులోనే ప్రపంచ యాత్ర చేసినది ఎవరు?

జ. 18 ఏళ్ళ ఆస్ట్రేలియన్ కుర్రాడు జెస్సీ మార్టిన్ మెల్‌బోర్న్‌లో బయలుదేరి 11 నెలలలో సముద్రాలపై పయనించి ప్రపంచాన్ని చుట్టివచ్చాడు.

9. సామూహిక వివాహం ఎంతమందికి జరిగింది?

జ. సియోల్ లో గల యూనిఫికేషన్ చర్చిలో 40,000 జంటలకు ఒకేసారి వివాహం జరిగింది.

10. భారత దేశంలోకెల్లా అత్యంత ధనికుడు ఎవరు? ఎంత ఆస్తి ఉంది?

జ. విప్రో గ్రూప్ చైర్మన్ అజీమ్‌ప్రేమ్‌జీ. ఆస్తి విలువ 39.408 కోట్లు.

సేకరణ **సిహెచ్. శివనాగేశ్వరరావు**
**RM - 74**

# ట్రైన్ లైఫ్

జన్మ అనే ట్రైన్‌లో
గర్భం అనే కంపార్ట్‌మెంట్‌లో
మనిషి అనే ప్రయాణికుడు ప్రయాణించి
బాల్యం అనే స్టేషన్‌లా దిగి
యౌవనం అనే మరో ట్రైన్ ఎక్కి
ఉద్యోగం అనే సీటుపై
ప్రమోషన్ కోసం ఎదురుచూస్తూ
జీతం అనే డబ్బు సంపాదిస్తూ
భార్య బిడ్డలు అనే కొత్త బాధ్యతలు స్వీకరిస్తూ
అరవై యేళ్ళు అనే టిక్కెట్టు చెల్లుబడి కాక
ముసలితనమనే T.C. పట్టుకొని
మరణ భయంతో తడబడుతూ
చావు అనే స్టేషన్‌లో దిగిపోయాడు



ఎం. రవీంద్రనాథ్
AZ - 26

# ఓ కవీ! ఓసారి ఇటు చూడు

ఓ కవీ! ఓసారి ఇటు చూడు
నిండు వెన్నెల్లో విహరించు అందమైన అమ్మాయి వర్ణనే తప్ప
మండుటెండలో కష్టపడే బాల కార్మికుల కష్టాలు నీకు
కనిపించుట లేదా?
అందమైన సుందరి ఎర్రని పెదవులే తప్ప
కందిన పసికందుల చేతులు కనిపించుట లేదా?
ప్రేయసీ ప్రియుల సరస సల్లాపాలే కాని
బాల కార్మికుల పేద కడుపుల ఆకలి నీకు పట్టలేదా?
అందమైన సముద్రపు అలల వర్ణనే తప్ప పేదల పొట్టలనే
సముద్రంలో వచ్చే ఆకలి అలలు గురించి నీకు ఆలోచన
రాలేదా!?
ఓ కవీ! ఓసారి ఇటు చూడు!
ఉదయించే సూర్యుని అందమైన వర్ణనే తప్ప పేదవాని
బ్రతుకుల్లో నిండిన చీకటి నీకు స్ఫురించలేదా?
ప్రేయసీ ప్రియుల ఎదురు చూపులే కాని, వర్షాల కోసం
ఆకాశంలో వరుసలో వలసబోతున్న అందమైన పక్షులే కాని,



నేల మీదపని కోసం వలస వెళ్ళే కూలీల గుంపులు
నీకు కనిపించడం లేదా?
అందమైన ఊహల్లో తేలియాడుతున్న ఓ కవీ! నిజాన్ని
చూసుకో! వాస్తవాల్ని తెలుసుకో!

యం. హృదయరాజు
AZ - 02

# లోకమంతా ఒక్కటే

ఒక్కటే ఒక్కటే
లోకమంతా ఒక్కటే బాలలంతా ఒక్కటే
నదులెన్ని ఉన్నా నీరు ఒక్కటే
పశువులెన్ని ఉన్నా పాలు ఒక్కటే
మబ్బులెన్ని ఉన్నా వాన ఒక్కటే
మతములెన్ని ఉన్నా మనుషులు ఒక్కటే
కళ్ళు రెండు ఉన్నా చూపు ఒక్కటే
కొమ్మలెన్ని ఉన్నా చెట్టు ఒక్కటే
భాషలెన్ని ఉన్నా భావమొక్కటే
భరతమాత కంటికి బిడ్డలంతా ఒక్కటే

బి. ప్రవీణ్ కుమార్
RH - 36



# కారం కారం

తల్లిదండ్రులు పిల్లలకు పంచే కారం 'మమకారం'
చదువులకు పెట్టే కారం 'శ్రీకారం'
తెలుగు కావ్యమునందుండు కారం 'అలంకారం'
ఇతరులను బాధించే కారం 'అపకారం'
వ్యాయామం లేకపోతే బాగా పెరిగే కారం 'ఆకారం'
ధనవంతుల ఇంటిలో ఉండే కారం 'లకారం'
ఎగతాళి చేసేటప్పుడు ఉపయోగించే కారం 'వెటకారం'
కొన్ని పనులు చూచిన కలిగే కారం 'వికారం'
ఇన్నీ కారాలు రుచి చూసిన మీరు మా మొహాన కూడా ఒక
'కారం' కొట్టండి
అబ్బా . . . మంట . . . కళ్ళు మంట కొరివి కారం కాదండీ బాబూ
ఇంకొకటి ఉంది అది కొట్టండి. ప్లీజ్ చెప్పండి
మొహమాట పడకుండా చెప్పండి . . . చెప్పరా . . . సరేలే
అది కూడా నేనే చెబుతా అదే . . . అదేనండీ . . . 'సహకారం'



అర్షద్
TMC - 60

# సాగే జవాను

నిగ్రహముతో ఉండరా జవాను
నిప్పు పక్కలోనే ఉన్నది
కరుణ చూపకు కాల్చును
కన్ను మూసినచో ఆక్రమించును
చిన్నచూపు చూడకు చిచ్చురేపును
ఎంత దాని ప్రాణము
ఎందుకు దానికి యింత మిడిసిపాటుతనము
జాలిపడక జయించుము
జాతిమత భేదాలు వదలి
భరతమాత ఋణాన్ని తీర్చుకోవాలి. . . అందుకే
కొనసాగాలి నీ పహారా!



ఎస్. రజనీకాంత రెడ్డి
AEP - 23

# "అమ్మ"

నాకో చిన్న "సందేహం"
స్వార్థం లేని "ప్రేమని" పంచే పెన్నిధి ఎవరని ?
అసలు స్వార్థం లేని ప్రేమ ఉంటుందా ?
అయితే అలాంటి ప్రేమని పంచే ఆ పెన్నిధి ఎవరు ?
కానీ . . .
ఎక్కువ కట్నం తెచ్చిన కోడలిని
"నువ్వు నా కూతురిలాంటి దానివమ్మా" అంటోంది ఓ అత్తగారు
అడిగినవన్నీ ఇస్తుంటే
"అన్నయ్యంటే నాకెంతో ఇష్టం" అంటోంది చెల్లాయి
ఉద్యోగం చేసే భార్యతో ఫస్ట్ తారీఖున
"డియర్. . . నీ కోసం తాజ్‌మహల్ లాంటి ప్రేమమందిరం
కట్టాలనుందోయ్" అంటున్నాడు ఓ భర్త
పరీక్షల్లో కాపీ కొట్టనిస్తే
"మా గురువుగారంతటి మంచివారే లేరు" అన్నాడో విద్యార్థి
ఆపదలో అదుకుంటే
"నీతోనే నా స్నేహం" అంటోంది నేస్తం



వీరందరిలోనూ "ప్రేమ" ఉంది
కానీ . . . ఆ ప్రేమలో ఏదో "స్వార్థం"
నా ఈ "సందేహానికి" బదులేది ?
నా తల తిరిగినట్లనిపించింది
అంతలో తీయని స్పర్శ నన్ను తాకినట్లనిపించింది చూస్తే
పక్కనే అమ్మ
స్వార్థంలేని ప్రేమని పంచే పెన్నిధి ఏవరో కాదు
"అమ్మ" అని అర్ధమయ్యింది
ఫ్రెండ్స్ ! అమ్మని నిర్లక్ష్యం చేయొద్దు
"అమ్మ ప్రేమ ఎప్పుడూ ఎల్లప్పుడూ మనతో కూడా ఉండాలని"
ఆశిస్తూ . . .



ఐ. రూప
DZ - 21

# మన ధ్యేయం



ఎందరో వీరుల త్యాగఫలం
నేటి సంపూర్ణ స్వాతంత్ర్యపుణ్యఫలం
అందుకే మేము . . .
భారత మాత కన్నబిడ్డలమై
భారత పౌరులమై
ఆనాటి బ్రిటిష్ బానిసత్వాల్ని స్మరణ చేసుకుంటూ
త్యాగమూర్తుల బలిదానాన్ని మనస్సున నిలుపుకుంటూ
పరాక్రమించిన వీరజవానులపై
రణరంగమున కత్తులు దూసి
అన్యాయ అక్రమాలను కూలద్రోసి
కులమత వర్ణ విభేదాలను మరచి
దేశద్రోహులను పారద్రోలి
సమత మమతను కలబోసి
అమరజీవుల చరణాలకు పూలుపోసి
మువ్వన్నెల జెండాకు భక్తితో ఐదు పదచస
వందేమాతరం వందేమాతరం ఆలపిస్తూ
భారత సార్వభౌమత్వాన్ని కాపాడుదాం



**బర్రె జగన్ మోహన్ రావు**
**AC -01**

# చదువు



చదువు చదువు చదువు
ఇది మెదడుకు ఎరువు
దీనికి లేదు కరువు
చదవకుంటే పోతుంది పరువు
కావద్దు దేశానికి బరువు
అందుకే తెచ్చుకో పుస్తకాలు అరువు
అజ్ఞానపు పొరలు విరువు
అవినీతిపై వేయి దరువు
అవుతావు నీవొక కల్పతరువు
నిలుపు నీ దేశపు పరువు
పీడకలలను మరువు
ప్రగతి పథంలో నడువు



**పి.ఎల్. ప్రవీణ్**
**AC - 28**

# ఊహా లోకంలో . . .



ఓ ప్రియతమా!
అణుక్షణం నీ రూపం
నా మదిలో కదలాడి
నన్ను,
ఉక్కిరి బిక్కిరి చేస్తుంటే
ఆ
మరుక్షణమే
నీ ముంగిట వాలాలని!
నీ కనుపాపలో
నా రూపు చూసుకోవాలని!
నీ పెదవులపై
చిరుదరహాసాన్నై
నిలవాలని!
నీ యెదలో
తల దాచుకోవాలని!
నిన్ను చూస్తూ కొన్ని
యుగాలైనా గడపాలని!
ప్రతి జన్మలోనూ నేనే
నీ ప్రియ బాంధవుడనవ్వాలని!
నీ ఆలోచనా ప్రవంతిలో
ఊపిరాడక కొట్టుకుపోతున్న
నేనొక . . . ?



నేటి యువతీ యువకులు తమ తీయని ఊహాలోకాల్లో తేలిపోతూ వాస్తవాన్ని గుర్తించక కష్టాల కడలిలో మునిగి కొట్టుమిట్లాడు తున్నారు. నిజాన్ని గుర్తించాల్సి వచ్చేసరికి మిగిలేది ఊహలనే బూడిదే. . . .

**పి. అల్ఫన్స్ లిగోరి,**
**ఫిజిక్స్ లాబ్ అసిస్టెంటు**



# చెదిరిన కల

స్వర్గలోకంలోని అందాల పారిజాత పుష్పమా
నాకోసం ఈ లోకానికి దిగివచ్చిన నా ప్రియతమా
నీవు నా కోసం ఈ లోకానికి వచ్చావనుకున్నాను
ఆ ఆశతోనే నా మనసు నీకంకితమిచ్చాను

నీవు ఈ లోకానికి వచ్చింది నా కోసం . . .
కాదని తెలిసిన మరుక్షణమే
నా మనసులోని కోరికలన్ని కళ్ళలోని
కన్నీరై భూమిలో ఇంకిపోయాయి . . . చెలీ



ప్రకృతిలో ఎన్ని అందాలున్నా
నీ అందమేలే మిన్న
నా మనసులో ఎన్ని బాధలున్నా
నిన్ను చూస్తే  అవి తొలగిపోవు సుమా!

నన్ను ద్వేషించినా . . . ప్రేమకు
తొలిమెట్టనుకుంటాను
నన్ను శపించినా . . . మోక్షమార్గం
అనుకుంటాను
నన్ను నీవు ప్రేమించినా ద్వేషించినా
నీ నామమే స్మరిస్తూ జీవితాన్ని గడిపేస్తా

వెళ్ళిపోకు వెళ్ళిపోకు ప్రియతమా
నన్ను మరచిపోయి వెళ్ళిపోకు ప్రియనేస్తమా
నీవు లేక నేను లేను నా ప్రాణమైన బంధమా
నన్ను కరుణించి నీ చెంత చేర్చుకొనుమా

నీవు చుక్కలలో చుక్కవైనా
నా హృదయముతో నిన్ను స్మరిస్తా
నీవు ఉద్యాన వనంలో పూలమొక్కవైనా
నా శ్వాస గ్రంధులతో నిన్ను గుర్తిస్తా

నా కళ్ళనడుగు చెబుతాయి నీకోసం
అవి క్షణ క్షణం నిరీక్షిస్తూన్నాయో లేదో
నా హృదయాన్ని అడుగు చెబుతుంది
నాలో నీ రూపం ఉందో, లేదో

గలగలపారే కృష్ణవేణిలా
పూలలో తావిలా
తారలలో సితారలా
నీవు నవ్వుతూ కలకాలం జీవించాలి చెలీ!!

**కె. రాయన్న**
**NC - 58**

# మా కళాశాల

ఇగ్నేషియస్ లోని ప్రశాంతత
గాంధీలోని అహింస
అమ్మలోని ప్రేమ నాన్నలోని బాధ్యత
స్నేహంలోని ఆదరణ ప్రేమలోని ఆప్యాయత
కళాభారతిని కళల సంపదగా సొంతం
చేసుకొన్న మా ఈ కళాశాలే
ఆంధ్ర లొయోలా కళాశాల
చదువుల తల్లికి నిలయము
మా గురువుల దీవెనా కుసుమము
భగవంతుని కానుకల కర్పూరం
ఈ ముగ్గురి దేవతామూర్తుల ఆశాదీపం
ఆంధ్ర లొయోల కళాశాల
ఇది సరస్వతీ మాత మెడలో నిలచిన కుసుమాల మాల
మా కళాశాల



**ఎం. రవీంద్రనాధ్**
**AZ -26**

# నిన్ను చూశాకనే



నిన్ను చూశాకనే! నిన్ను చూశాకనే!
నా మనస్సు నాలో లేదు
కళ్ళు తెరిస్తే నువ్వు కౌగిట్లో నువ్వు
మదిలో నువ్వు మనస్సులో నువ్వు
ఇన్నాళ్ళు లేని ఈ కొత్త అనుభవం
నా మనస్సు పలికే ప్రేమ గీతం
కోకిలనై నే పాటపాడనా
చిరుగాలినై నిన్ను చేరుకోనా
అలనై నిన్ను నేను తాకనా
ప్రియుడనై నిన్ను నేను అందుకోనా!

**డి. సురేష్**
**DEH - 19**



# గోతి కాడ నక్కలు



గాలిలో పేక మేడలా
సుడిగుండంలో నావలా గుజరాత్ ప్రజల
గూళ్ళు గుడిసెలు మిద్దెలు, మేడలు
కూలిపోయాయి భూకంపానికి

మేడల కింద మిద్దెల కింద
గుడిసెల కింద నలిగినవి ప్రాణాలు
నేల కలిసి నింగికెగసినవెందరవో
నేల కలవక నింగి కెగవక నలిగి
నేల మీద నడవలేకున్నారు కొందరు
నీడ లేక తోడు లేక ఆదరించే
నాథుడు లేడు తల్లి ఉంటే తండ్రి లేడు
తండ్రి ఉంటే తల్లి లేదు ఇద్దరుంటే
పిల్లలు లేరు, ఇద్దరూ లేక అనాథలయ్యారెందరో!

అసహాయుప్పు ఆకలి కేకలు విని
సహాయం చేస్తామని వెళ్ళినారు ఎందరో
ఛీ ఛీ ఛీ . . . వారిలో కొందరు
మానవత్వం లేని మనుషులు
స్వార్థపరులు, నీచులు కొందరు
శవాల దగ్గర సొమ్ము కోసం
శోధించారు . . . గాలించారు . . .
గోతికాడ నక్కలు



**కుమార్ రాజ ఎన్.**
**RA - 76**

# ప్రేయసీ . . .



వన్నె చిన్నెలున్న వరూధినీ
నీ సొగసు సోయగాల ఉద్యానవనంలో
వలపు వయ్యారాల గులాబీలు
తాకగలనా నీ అందచందాల గులాబీ రేకులు
ఆఘ్రాణించగలనా నీ వయ్యారాల సుగంధ పరిమళాలు
మనసు మేఘం నుండి వెలుగుల చిరుజల్లులు కురుస్తుంటే
ఆ వెలుగు జిలుగుల్లో అందమైన వనిత నడుచి వస్తుంటే
వర్ణించనలవి కాని ఆ రూప సౌందర్యం
పలుకరించాను అమితమైన ప్రేమతో
నడుస్తున్న నడక నర్తకివై
పూస్తున్న పువ్వు పారిజాతమై
వేచివుండు పడతి వేదవదివై
నిలిచివుండు నాలో నిత్యమల్లివై
ఓ గోపికా!
నీ రూపలావణ్యం మధురలాలసం
అతిమృదువైన నీ దరహాసం
చేయవద్దు నాతో పరిహాసం
రాగలవా నాతో వనవాసం



**జె.వి.ఎన్.బి.అశోక్**
**DET - 07**

# రూపాయి




నేను రూపాయిని
మమత ఎరుగని కసాయిని
ధనికుల జేబుల్లోను
వనితల గుండెల్లోను
ముసలివారి చెంగుల్లోను
ఇమిడి పోయే రూపాయిని నేను
నా కోసమే జీవిస్తారు
నా కోసమే పాడుతారు
నా కోసమే ఆడుతారు
నా కోసమే మరణిస్తారు




నేను రూపాయిని
మమత ఎరుగని కసాయిని
ఫైవ్ స్టార్ హోటల్లో
మందు నీళ్ళు పోయిస్తా
అరచేతిలో స్వర్గం
అరగంటలో చూపిస్తా
కోరుకుంటే ఏమైనా
నిమషంలో రప్పిస్తా




నేను రూపాయిని
మమత ఎరుగని కసాయిని
స్నేహాన్ని తుంచేస్తా
ప్రేమను పుట్టిస్తా
గౌరవాన్ని కల్గిస్తా
విరోధులను కలిపేస్తా




ఏమైన చేయగల
ఏకైక శక్తిని నేనే
నేను రూపాయిని - అందుకే
"ధనం మూలం ఇదం జగత్"




**ఆర్. అనిల్ కుమార్**
**ACP -04**

కిరీటాన్ని ధరించే శిరస్సు సుఖానికి దూరమవుతుంది - షేక్ష్పియర్

# వేచి చూద్దాం



ప్రవహిస్తున్నది కాల ప్రవాహం
పరవళ్ళు త్రొక్కుతూ పరుగులతో
ఒడిదుడుకులనే ఒంపు సొంపుల సోయగాలను
కనబరుస్తూ ప్రవహిస్తున్నది కాల ప్రవాహం
అలజడులనే అకాల ఉప్పెనలతో
పేదవారి జీవనాన్ని అల్లకల్లోలం చేస్తూ
అతి వేగంగా ప్రవహిస్తున్నది కాల ప్రవాహం
కుల మతాల కుమ్ములాటలనే పెను తుఫానుకు
తోడుగా మారణాయుధాల మహమ్మారిని వెంటనిడుకొని
మానవ మనుగడకే ముప్పును కలిగిస్తూ . . .
ముసి ముసి నవ్వులతో ప్రవహిస్తున్నది కాల ప్రవాహం
ఇకైనా తన ప్రవాహపు జోరును తగ్గించి
ప్రజలకు సుఖ శాంతులను కలిగించడానికి
నిదానంగా నిర్మలంగా నిలకడగా
ఈ నూతన సంవత్సరం ప్రవహిస్తుందేమో
వేచి చూద్దాం . . . మన ఆంధ్ర లొయోలా కళాశాల
విద్యార్థులందరం



*పి. మారుతి రామరెడ్డి*
*TCP - 16*

# పేదవాళ్ళు



చూడు చూడు
పేదవాళ్ళ వాడలు
నరనరాల వేదనలో
తరతరాల రోదనలు
ఆవేదనలు . . .
పాడుబడ్డ వాడలు
గంజికూడు లేని బాలలు
పైకప్పు సరిగాలేని
పూరిగుడిసెలో
ఆకలి కేకలు పిడికెడు
కూటికై తిప్పలు
పేదవాళ్ళను
నిర్భాగ్యపు
నీడలు అడుగడుగునా
వెంటాడుతున్నాయి



వేధిస్తున్నాయి
దిక్కుతోచని గమ్యంలేని
జీవితాన్ని నడిపిస్తూ
బిక్కచిక్కి సగం చచ్చి
బతుకు బండిని సాగిస్తున్నారు

*పి. రాజేష్ వర్మ*
*TMC - 22*

# అందం

మనిషికి స్వచ్ఛమైన మనస్సు అందం
మంచి మనస్సుల కలయిక ప్రేమకు అందం
చెదరని రెమ్మలు విచ్చిన పువ్వుకు అందం
విచ్చిన పువ్వు, వాలే తుమ్మెదకు అందం
మురళికి రమ్యమైన వేణుగానం అందం
వేణుగానముగా మారిన పిల్లగాలి ఇంకా అందం
పాటకి చక్కని పల్లవి అందం
ఆ పల్లవి సంగీత స్వరానికి అందం
ఇంద్రధనుస్సు నీలి మేఘాలకు అందం
నీలి మేఘాలు చల్లని గగనానికి అందం
మన లొయోలా కి గార్డెన్ లైబ్రరీ అందం
గార్డెన్ లైబ్రరీ చక్కని చదువుకు అందం
ఈ విశాల ప్రకృతి అందాల బృందం
ఈ ప్రకృతి అందాలు ప్రపంచానికి అందం
సృష్టికి అదే మూలాధారం

*ఎ. దుర్గా గణేష్ రెడ్డి*
*AP - 28*



ఆశావాది ప్రతి కష్టంలోనూ ఒక అవకాశాన్ని చూస్తాడు

# అక్షర సత్యం

ప్రకృతికంటూ ఉంది ఒక అకృతి
దాన్ని మార్చావా తప్పదు తిరస్కృతి
మానవుడే దానికి ఆహుతి
అభివృద్ధి సాధించాలనే దాహం
ప్రకృతి తన గుప్పెట్లో ఉందనే అహం
సక్రమంగా వినియోగిస్తే మోదం
లేకుంటే తప్పదు ప్రకృతి ఆగ్రహం
నశిస్తుంది జీవకోటి ఆమూలాగ్రం
ఇది గ్రహించనంతకాలం
మానవ చర్య నిరర్థకం
ఆవిరైన నీరు వానై కురవాలంటే
కొండను తాకాలి
కోనను చేరాలి
కోనలన్నీ కోతమిషన్లపైన
కొండలేమో క్రషర్ స్టోన్ల పైన
ఇక చినుకెక్కడ పడుతుంది
మనిషి చింతెక్కడ తీరుతుంది
ఋతువులు సైతం గతులు మార్చి
రైతు పొలం చితులుగా పేర్చితే
ఇంకెక్కడ మనిషి ఆశించే అభివృద్ధి
బోరున ప్రకృతి విలపిస్తున్నా
బోధపడని మానవ ఆంతర్యం
ఇకనైనా ఆపకుంటే తన అకృత్యం
బలవ్వాల్సిందే మనిషి ప్రతినిత్యం
ఇదే అక్షర సత్యం





**బి. రాజేంద్ర**

**DML - 53**



# ఓ మనిషీ! జ్ఞానం ఎక్కడ?

"అమ్మా"
"బాబూ"
"అయ్యో"

ఏమిటీ శబ్దం - పుడమి తల్లి గర్జించింది
ఏమిటీ కళ్ళు అరుగుతున్నాయి. - నేల తల్లి వళ్ళు విదిలించింది
ఏమిటీ పరుగులు - భూమాత కళ్ళెర్ర చేసింది
కళ్ళ ముందే కావలసిన వాళ్ళు సమాధి అయ్యారు
చూస్తుండగానే ప్రక్కనున్న గోడ మీద పడింది

జన్యు శాస్త్రంలో చిరంజీవినౌతానన్నావు
ప్రకృతి నెత్తురు తాగుతుంటే చూస్తున్నావు
కంప్యూటర్‌తో అన్నీ చేస్తానని కోతలు కోశావు
ఏమీ చేయలేక ముడుచుక్కూర్చున్నావు
వినువీధినంటే భోర్న్యలు కట్టావు
అవి పేక మేడల్లా కూలుతుంటే దానికింద పడ్డావు

వైజ్ఞానిక పరిజ్ఞానంతో అలంకారిగా మారిన మనిషికి గుణపాఠమా !
ప్రకృతి శక్తి ముందు, మానవ శక్తి దిగదుడుపేనని చూపించిన వైనమా !
"ఈ భూప్రళయం"
ఓ మనిషీ ! నీ విజ్ఞానం ఎక్కడ ?

**సిహెచ్. ఇన్నా**

**NCP - 01**





అజ్ఞానం కన్న నిర్లక్ష్యం ఎక్కువ కీడు చేస్తుంది - ఫ్రాంక్లిన్

# నేస్తమా. . .



మూడేళ్ళ లయోల
కాలేజీ జీవితంలోని
అనుభవాలను
లెక్చరర్లతో ఉన్న
అనుబంధాన్ని
పదిలంగా ఎదలో దాచుకొని
మరపురాని, మరలా రాని
కాలేజీ లైఫ్‌కే వీడ్కోలు
చెబుతూ
ఏన్నో ఆశయాలతో మరెన్నో ఆశలతో
భావిజీవితానికి స్వాగతం
పలుకుదాం . . . నేస్తమా!

**ఎం. సాయి కుమార్**
DET - 01

# నేటి హైందవ దేశం

నేటి భారతాన రుధిరం ధారాపాతమాయెనా
సస్యశ్యామల భూములు శివుని వాసమాయెనా
జాతీయతాభావం ఏనాడో కనుమరుగైంది
కులమతాల సామ్యం ఎండమావైంది
అవినీతి హద్దుని దాటేసింది
దాన్ని చూచి నీతి ఎటో పారిపోయింది
అధర్మపు గర్జన విని ధర్మం చెదిరిపోయింది
జీవనదులు ఎండిపోయాయా!
యువత నెత్తురు చల్లబడిందా!
లంచాల ఊబిలో పేదరికానికి ఉరి బిగిసింది
స్వార్థం నిజాయితీ ఊపిరి ఆర్పివేసింది
ఫ్యాక్షనిజం చితికిన మనుజుని చుట్టుముట్టింది
ఓ స్వాతంత్ర్య సమర వీరులారా, మళ్ళీ చిగురించి రండి!
మన భారతావని దుస్థితిని చక్కదిద్దండి
గాంధీజీయే బ్రతికి ఉంటే ఆయన కన్నులు రక్తాన్ని వర్షించేవి
నేతాజీ జీవించి ఉంటే ఆయన గుండెను బ్రద్దలు చేసేవి
ఓ బాపూ! నీ ఆశయ రాజ్యమేది?
ఓ పింగళీ! నీ ఊహా చిత్రమేది?
త్రివర్ణ పతాకపు రెపరెపలు,
కాషాయపు కమనీయత,
శాంతికపోతపు ఆకర్షణ,
పచ్చదనములోని ప్రేమభావం,
ధర్మచక్రపు ధార్మికత ఏదీ?
ఓ భారత మాతా! నీ ఆకృతి జాగ్రత్త!
కాశ్మీరంలో కశ్మలం,
సంస్కృతికి సుస్తీ
చీకటి మూకల ఆగడాలు,
నాయకమ్మన్యుల నయవంచనలు . . .
ఇదీ నేటి హైందవ దేశ పరిస్థితి



**పాదర్తి జీవన్ కుమార్**
AC - 46

# కదలిరా! ఓ యువతా! కదలిరా!



కదలిరా ఓ యువత కదలిరా!
నీ తల్లిదండ్రుల ఆశలు
నెరవేర్చేందుకు,
సమాజంలో అన్యాయాన్ని
నిర్మూలించేందుకు,
అణగారిన బ్రతుకుల్లో
వెలుగులు విరజిమ్మేందుకు
చీకటి బ్రతుకుల్లో
చిరుదివ్వెలా కదలిరా! ఓ యువతా! కదలిరా!
బానిస బ్రతుకుల్లో
చైతన్యం నింపేందుకు,
బూర్జువుల చిందులను
చిదిమివేసేందుకు
పల్లెసీమల్లో అక్షరజ్యోతిని
వెలిగించేందుకు,
కుల, మత, జాతి, లింగ
భేదాలను నాశనం చేసేందుకు
కదలిరా! కదలిరా! ఓ యువతా!
అవినీతిపరుల గుండెలు పగిలేలా
శంఖారావం పూరించడానికి,
కుల, మతాల భేదాలతో జరిపే
మారణహోమాన్ని అరికట్టేందుకు కదలిరా!
కదలిరా! కదలిరా! కదలిరా!



**సాంబశివరావు గద్దం**
NET - 14

భౌతిక జ్ఞానం తెలియనివాడు ఆధ్యాత్మిక జ్ఞానం సంపాదించలేడు - బంకించంద్ర

## కారంతో "చమత్" కారం

గొప్పవారికుండే కారం అహంకారం
ఆడవారికి నచ్చే కారం అలంకారం
నాయకులకు వచ్చే కారం అధికారం
తెలుగు సినిమాలో కనిపించే కారం ప్రతీకారం
తల్లి పిల్లలపై చూపించే కారం మమకారం
మంచివారు పాటించే కారం పరోపకారం
మంత్రులు పదవికొచ్చే ముందు చేసే కారం స్వీకారం
మిత్రుడు చేసే కారం ఉపకారం
శత్రువు చేసే కారం అపకారం
ఒకరికొకరు చేసుకొనవలసిన కారం సహకారం
చదివే వారికి ఉండవలసిన కారం సంస్కారం
భక్తులలో గొప్ప కారం తుకారం
మనసుకు లేని కారం ఆకారం
మంచివారు పొందే కారం సత్కారం
కనులు లేని వారికి ఉండే కారం అంధకారం
గెలిచినవారు పొందేది పురస్కారం
ఎవ్వరినీ చేయకూడనిది వెటకారం
సృష్టికి కారం ఓంకారం
నాకు కావలసినది లకారం
ఇది చదివిన తరువాత రాకూడనిది వికారం
నేను ఎల్లప్పుడు మీకు కొట్టే కారం నమస్కారం



*యన్. యస్.శ్రీకాంత్*

**DB - 17**

## సాయం అందించు

ఆకలిగొన్న భూమాతను
ఎవ్వరు ఆపలేకపోయారు
క్షణంలో భూమాత ఆకలి
ఆగ్రహానికి గురై
గుండెలు ఆగిపోయినవెందరివో
గంజినీళ్ళు, మంచినీళ్ళు కూడ కరువు. . .
మిగులున్న గుజరాతీ బాధితులకిప్పుడు.
మానుకో మిత్రమా!
నీ స్వంత ఖర్చు కొంతమానుకో . . .!



మరణమృదంగాల మధ్య
విలవిలలాడున్న వారికి
నీ మనీలో కొంత సాయం అందించు
నీ వంతు సేవనందించు
నలిగిన ప్రాణాలకు పునర్జన్మనందించు

**N. కుమార్ రాజ**

**RA-76**

## ప్రేమ కాటు

విధి విసిరే ఓ వల
వేదనే మిగిలే నాకు ఇలా
కాలమనే కాలసర్పం కాటువేసే
కన్నీరు ఉప్పొంగే నా కళ్ళలోన
నిన్ను నన్ను కోరిన నీవే
నేడు నన్ను వీడిపోతుంటే
ప్రళయాగ్ని నీ హృదిని దహించుచుండ
ప్రేమదేవత నన్ను కరుణించదా యె
నీ ఎడబాటులో ఎద అంతయు ఎడారిగా మారే
ప్రేమజలధికై వేచియుండే నీ హృది
నా కనుల ముందు నుండి నీవు తొలగిపోయిన
నా గుండెలోని నీ రూపాన్ని తొలగింపగలనా!
విధి విషాదాన్ని వెదజల్లేను
వేదనే నా మదిన వెల్లువయ్యేను
కాంతి నిండిన కళ్ళు నేడు
కారు చీకట్లు మయమయ్యె
నిన్ను నింపిన నా మనసే
నీకు నేడు మరో శాపమాయె



**పి. సువర్ణ రాజు**

**NGH - 12**

# అస్తమించని ఫాదర్ మాథ్యూ

ఇంకనూ . . . భానుడు ఉదయించలేదు
వేకువజామున మనుగడ మొదలుకాలేదు
ప్రయాణించే చంద్రుణ్ణి మృత్యువు వెంటాడింది
గూటికి చేరాలనే పావురాన్ని కాలమనే విల్లు కాటేసింది
ఏమని చెప్పేది? అకాల మరణపు వార్త
ఏమని వర్ణించను? ఆ కన్నీటి వీడ్కోలు
నీలిరంగు ఆకాశపు తెర రెండుగా ముక్కలైంది
నీలి మేఘాలు భరించలేక గగ్గోలుపెట్టి ఏడ్చాయి
భూమాత విషాదకన్నీటి జల్లులకు తల్లడిల్లిపోయింది
కళాశాలలోని క్లాస్ రూమ్స్ తలుపులన్నీ గట్టిగా
బిగించుకున్నాయి
వృక్షాలు సైతం నిశ్శబ్దాన్ని పాటించాయి
చిరుగాలి సైతం స్తబ్దతను పాటించింది
గూటికి చేరని పక్షులన్నీ బోరున విలపించాయి
ఏమని వర్ణించను? ఆ శ్రేయోభిలాషిని!
ఆ త్యాగశీలిని! ఆ గుణశీలిని!
యోగిని! మహా యోగిని!
తండోపతండాలుగా తరలి వచ్చిన జనసమూహం
బారులు కట్టిన లయోలా విద్యార్థులు రోదించారు
అమర్‌రహే అమర్‌రహే ఫాదర్ మాథ్యూ
అమర్‌రహే అమర్‌రహే ఫాదర్ మాథ్యూ
అంటూ . . . పూల వర్షం కురిపించారు
తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు
వేల వేల గుండెల్లో చిరస్మరణీయుడు పాదర్ మాథ్యూ
ఫాదర్ మాథ్యూ జ్యోతిర్మయుడు
ప్రతి పచ్చని చెట్ల కొమ్మల్లో . . . రెమ్మల్లో . . .
పువ్వై వికసిస్తూనే ఉంటాడు ప్రతిరోజు. . .!
ఆకాశ దీపమై ఉదయిస్తూనే ఉంటాడు ప్రతిరోజు. . .!



**గాలింకి ఆనందబాబు**
**DET - 11**

# లొయోలా

నీవు, విద్యను అల్లిన చక్కని లత,
ఆ లతను వీడిపోవునా! చిక్కని పూత
విస్తరించాయి నీ కుసుమ గంధాలు
గగనము తాకెను నీ సుచరిత
నీ చరితలోని సుగంధ పరిమళాల రమ్యత
నీ సుమధురభరితమైన చల్లని మమత
మా జీవితాల పాలిట నీ కమ్మని సమత
వీటిలోనే నిండినది మా మనస్సంతా
ఇకపై మాకులేదు ఎటువంటి కొరత

**పి. దుర్గా గణేష్ రెడ్డి**
**AP - 28**

# లైఫ్ మేధమెటిక్స్



కాలం 'వక్రరేఖ'
విధి దాని 'ఈక్వేషన్'
'చలనరాశి ఏదో తెలియదు కనుకనే
మనిషికి అర్థం కాదు 'సొల్యూషన్'!
ఆలోచనలు "సరళరేఖలు"
ఆచరణలు 'వక్రరేఖలు'
అరుదుగా 'ఖండించుకుంటాయి'
ఆ 'ఖండన' బిందువులే
చివరి చేదు జ్ఞాపకాలుగా మిగులుతుంటాయి !
కొందరికి ఈనాటి స్నేహితుడు
సమాంతరంగా కనిపించే వక్రరేఖ !
నీ వెనుక ఖండిస్తుంటాడు !
ఈనాటి ప్రేయసి
వక్రంగా కనిపించే సమాంతర రేఖ
నిన్ను కలవకుండా తప్పించుకుంటుంది
రెండూ నీ ఊహల్ని తారుమారుచేసే 'లైన్స్'
నిన్ను మింగడానికి కాచుకూచ్చున్న లయన్స్
పెళ్ళి ఏకవర్ణ సమీకరణం
అని తల్లిదండ్రుల భావన
కాదు అది ద్వివర్ణ సమీకరణం కావాలని
పడుచు వాళ్ళ సాధన
జీవితానికి 'అవధి' డబ్బు అనుకునే వాడికి
మానాభిమానాలు టెన్స్‌టు "జీరో"

**ఎం.వి. జగన్ మోహన రావు**
**NCP - 26'**

# హృదయం లేని ప్రియురాలు



ఓ హృదయం లేని ప్రియురాలా!
ప్రేమించానన్నావు ఆనాడు ప్రేమిస్తున్నానన్నావు ఈనాడు
నిన్ను ప్రేమించలేదూ ఏనాడూ! అంటున్నావు నేడు!
కాని ప్రియా! ప్రేమకు అర్థం నీవని నమ్మాను
నిన్ను ప్రేమిస్తున్నావు అని అనుకున్నాను
నమ్మకం లేనిచోట ప్రేమ లేదని తలచాను
అందుకే నీ హృదయం నుంచి దూరంగా
నా హృదయంలో ఉన్న నీ మధుర స్మృతులతో
జీవిస్తాను . . . ఓ రాయిలా !!

**నెమలిపురి కుమార బాబు**

**TMY - 25**

# ABCDల నిరుద్యోగి



**A** మి తెలియని నిరుద్యోగికి
**B** డీ అంటే చేదుగాని
**C** గరెట్ అంటే ఇష్టం
**D** గ్రీ తీసుకున్న ఆ నిరుద్యోగికి
**E** ష్టమైన వాటిలో ముఖ్యమైనది
**F** ఆర్. సి. యస్. చదవాలని
**G** టి ఎక్స్‌ప్రెస్‌లో ఎక్కాలని
**H** యం. టి. వాచ్ పెట్టుకోవాలని
**I** డియాలు ఉన్నాయి
**J** బులో పైసా ఉంటే
**K** ంటిన్‌లో టిఫిన్ తినాలని ఆశ
**L** డి. సి. పోస్టు రాకపోతే
**M** ఎల్.ఏ. గా నిలబడదామని కోరిక
**N** న్నికల్లో ఓడిపోయే కన్నా
**O** ఫీసర్ గారి
**P** పిల్లని పెళ్ళాడి ఆఫీసరుగా అవుదామని
**Q** రియాసిటీతో శ్రమపడి
**R** ర్థికంగా గొప్పవాడు కానందున
**S** అని పించుకోలేక నిరాశ పడ్డాడు
**T** త్రాగడానికి డబ్బులు లేక
**U** ఫూల్ అని మనసులో జాలిపడి
**V** ద్యకు తగిన ఉద్యోగం కోసం
**W** డి నుండి వచ్చిన ఇంటర్వ్యూ ఆఫీసుకెళితే
**X** రే కళ్ళతో అతని స్థితిని చూసిన ఆఫీసర్లు
**Y** రాగ్యంతో నిరుద్యోగి యైన
**Z** చర్ల జానకయ్యను సన్యాసంలో కలవమని సలహా ఇచ్చారు.

**యం. సంతోష్ చందర్**

**AZ - 3**

# ఈ వారం మార్కెట్ ధరలు

| | | |
|---|---|---|
| కిరోసిన్ | - | దొరకలేదు |
| గ్యాస్ | - | అయిపోయింది |
| బియ్యం | - | ఖాలీ సంచులు మిగిలాయి |
| పంచదార | - | రేషన్ షాపు బంద్ |
| వంకాయలు | - | ఎండిపోయాయి |
| బెండకాయలు | - | ముదిరిపోయాయి |
| చింతపండు | - | చిక్కలేదు |
| కందిపప్పు | - | పందికొక్కులు తినేశాయి |
| వంటనూనె | - | తయారులేదు |
| కోడిగ్రుడ్లు | - | పగిలిపోయాయి |
| బొబ్బరికాయలు | - | కనబడలేదు |
| ఉల్లిపాయలు | - | కళ్ళనీళ్ళు తెప్పించాయి |
| పాలు | - | నీళ్ళలో కలిసాయి |
| మిగిలినవి | - | రేపు రండి |

**కె. సురేష్ బాబు**

**RMC - 18**



# మంచితనం

ఆఫీసుకు సెలవు పెట్టి రెండు రోజులయింది. ఆ రోజు ఆదివారం కూడా. సెలవు కనుక పప్పుల మిల్లు సెంటర్లో మటన్ తీసుకొని ఇంటికి వెళ్ళడానికి సిటీబస్ కోసం ఎదురు చూస్తున్నాను. అర్థ గంట దాటినా ఒక్క బస్ కూడా రావడం లేదు. స్కూటర్లు, ఆటోలు వేగంగా పరుగులు తీస్తున్నాయి. కనీసం ఉదయం టిఫిన్ కూడా చెయ్యలేదు. ఆకలేస్తుంది. ఎండ మెల్లగా పెరిగింది. నిలబడి నిలబడి కాళ్ళు నొప్పులు పుడుతున్నాయి.





బస్సులన్నీ ఏమైపోయాయి? టైంకు ఒక్కటి కూడా వచ్చి చావదు. అవసరం లేనప్పుడు తూనీగల్లా ఒకటి తరువాత ఒకటి తగడలడతాయి. ఓపిక చచ్చిపోతుంది. ఏంటో! రోడ్డు ప్రక్కనే ఉన్న కరెంటు స్థంభానికి జారగిలబడ్డాను. నాకు ఎదురుగా రోడ్డుకు అవతల టిఫిన్ హోటలుంది. హోటల్ సుప్రియ. పేరు బాగుంది. డిష్‌లో ఇడ్లీలు ఉడుకుతున్న వాసన, రోడ్డు దాటినా ముక్కును తాకుతుంది. గ్యాస్ అయిపోయిందని రాత్రి మా ఆవిడ చెప్పిన మాట గుర్తుకొచ్చింది. రెండు రోజులు పడుతుందని డీలరు చెప్పాడు. ఎంత రిక్వెస్ట్ చేసినా కుదరదన్నాడు. ఇప్పుడేం చెయ్యాలి అని ఆలోచిస్తుండగా నా ఆలోచల్ని చెదరగొడుతూ కంట్లో దుమ్ముకొట్టి పెద్ద శబ్దం చేస్తూ బస్సొకటి వెళ్ళిపోయింది. కళ్లు తుడుచుకొని చూశాను. బందరు నాన్ స్టాప్.

అప్రయత్నంగా నా చూపు ఎదురుగా ఉన్న హోటలు దగ్గర నీళ్ళ పంపు కొడుతున్న అమ్మాయి మీద పడింది. ఆ అమ్మాయికి 15 - 16 సంవత్సరాల వయస్సు ఉంటుంది. ఎర్రగా కూడా ఉంది. దాదాపు అందంగానే ఉంది. వెలసిపోయిన నీలం రంగు ఓణీ. పూర్తిగా రంగుపోయిన ఎరుపు రంగు పచ్చ జరీ లంగా కట్టుకుంది.

నీళ్ళతో ప్లేట్లు కడుగుతుంది. అలా చేస్తూ అమ్మాయి నావైపే చూస్తోంది. మాటి మాటికీ చూస్తోంది. ఎందుకు అలా చూస్తోందో నాకు అర్థం కాలేదు. ఇంతకు ముందు ఆ అమ్మాయిని నేను ఎక్కడా చూడలేదు.

నేను వెళ్ళాల్సిన బస్సు ఇంకా రాలేదు. నా కళ్ళు ఆ అమ్మాయిని చూస్తున్నాయి. నీళ్ళ బక్కెట్ తీసుకెళ్ళి ప్రక్కనే ఉన్న ముసలమ్మ దగ్గర పెట్టింది. ముసలమ్మ ఆ నీళ్ళతో మినప్పప్పు కడుగుతుంది. నా వైపు చూపిస్తూ ముసలమ్మతో ఆ అమ్మాయి ఏదో చెబుతుంది. వాళ్ళిద్దరు నన్ను కళ్ళార్పకుండా చూస్తున్నారు. వాళ్ళిద్దరూ ఏదో మాట్లాడుకుని నా వైపు చూస్తున్నారు. ముసలమ్మ ఆ అమ్మాయితో ఏదో చెప్పింది. ఆ అమ్మాయి లేచి నిలబడి నా వైపు చూసి ఓ క్షణం ఆగి ముసలమ్మవైపు చూసింది. ముసలమ్మ వెళ్ళమని తల వూపింది. అర్థం కాని అయోమయంలో నేను ఉండిపోయాను.

ఆ అమ్మాయి రోడ్డు దాటి నా దగ్గరికి రావడానికి బయలుదేరింది. నా గుండె వేగంగా కొట్టుకోవడం మొదలుపెట్టింది. ఆ అమ్మాయి రోడ్డు దాటి నా దగ్గరకు వచ్చి నిలబడింది. అర్థం కాక అలాగే చూస్తూ ఉండిపోయాను.

"స్థంభానికి ఆనుకొని నిలబడ్డారేమిటి?"

"ఏమిటీ, ఆనుకొని నిలబడకూడదా?" నేను అడిగాను.

"నిలబడొచ్చు. కాని నిన్న ఒకతను మీలాగే స్థంభాన్ని ఆనుకొని నిలబడితే కరెంటు షాకు తగిలి చచ్చిపోయాడు. అందుకని . . ." నా గుండె ఝల్లుమంది. ఒళ్ళు జలదరించింది. చెమటతో శరీరం తడిసిపోయింది. కళ్ళు బైర్లు కమ్ముకుపోతున్నాయి. కొంత సేపటికి తేరుకొని బస్సు కోసం చూడ్డం మానేసి ఇంటికి వెళ్ళే దారివైపు నడక సాగించాను ఆ యువతిలోని మంచితనాన్ని గుర్తుచేసుకొంటూ . . . .

**జి. మురళీ మనోహర్**

**AEH - 07**

# మాతృదేవోభవ

ఉదయం 10 గంటల సమయం అయింది. పోలీస్ స్టేషన్ ద్వారాలు తెరవబడ్డాయి. కొంత కాల గమనం తరువాత భార్యభర్తలు ఇద్దరూ శోకిస్తూ, ఆర్తనాదాలు చేస్తూ పోలీస్ స్టేషన్‌లో అడుగుపెట్టారు. వారి రోదనను చూసి ఎస్.ఐ. రుద్రయ్య "ఎందుకు వచ్చారు? ఏం జరిగింది?" అడి అడిగాడు. అందుకు "నా పేరు శివరాం. నా భార్య పేరు సతీదేవి. మేమిద్దరం మా అబ్బాయి మీద రిపోర్టు చేయడానికి వచ్చాం" అన్నాడు. అందుకు ఎస్.ఐ. ఆశ్చర్యంతో "మీరు మతి ఉండే మాట్లాడుతున్నారా?" అన్నాడు. అందుకు సతీదేవి "అవునండీ, మావారు చెప్పేది నిజం. ముందు మా అబ్బాయిని అరెస్టు చేసి రాజమండ్రి జైలుకు పంపండి" అంది పట్టరాని ఆవేశంతో. ఎస్. ఐ. అసలు ఏమి జరిగిందని శివరాంను ప్రశ్నించాడు. అందుకు శివరాం . . మా అబ్బాయి పేరు ఆశీర్వాదం. ఒక్కగానొక్క కొడుకు అని గారాబంగా పెంచాం. వాడు 10వ తరగతి పరీక్ష తప్పి చాలాసార్లు రాస్తున్నాడు. అయినా ఇప్పటికీ పాస్ కాలేదు. అప్పటి నుండి చెడు స్నేహాలు, చెడు అలవాట్లు మొదలుపెట్టాడు. దానితో పని చేయాలని గాని, భవిష్యత్తు మీద గాని ధ్యాస లేకుండా పోయింది. దానికి తోడు మా ఊరికి దగ్గరలో ఉన్న పట్టణంలో సూరి అనే రౌడీతో స్నేహం మొదలుపెట్టాడు. అక్కడి నుండి మమ్మల్ని డబ్బు అడగడం, ఇవ్వకపోతే మమ్మల్ని కొట్టడం మొదలుపెట్టాడు. అయినా తెలియక చేస్తున్నాడులే అని భరిస్తూ వచ్చాం. నిన్న రాత్రి ఇంటికి వచ్చి "సూరి నన్ను ఒక గ్యాంగ్‌కు లీడర్‌ని చేస్తునాడు. కాబట్టి లక్ష రూపాయలు కావాలి. ఇల్లు అమ్మి డబ్బులు ఇవ్వండి" అన్నాడు. అందుకు నేను "ఇల్లు అమ్మితే మేం ఎక్కడ ఉండాలి?" అని అడిగితే "నాకు అనవసరం" అన్నాడు. అందుకు నేను ఒప్పుకోకపోవడంతో మమ్మల్నిద్దరినీ కొట్టి వాళ్ళ అమ్మ మెడ మీద కత్తిపెట్టి బెదిరించి వెళ్ళిపోయాడు సార్" అంటూ కన్నీరు కార్చాడు శివరాం.



ఈ విధంగానే నేటి మన సమాజం నైతిక విలువలను, మానవతా వాదాన్ని మరచి అగాధంలోకి కూరుకుపోతున్నది. ఉమ్మడి కుటుంబాలు రాజ్యమేలిన ఈ భారత దేశంలో నేడు తల్లిదండ్రులకే స్థానం లేకుండా పోయింది. చివరకు వారి మీద కత్తి దూయడం వరకు చేరుకుంది. కాబట్టి మనమందరం సమాజం లోని వాస్తవాలను గుర్తించి మంచిని పెంచే మార్గాన్ని అనుసరించాలి.



మాతృదేవోభవ - పితృ దేవోభవ

ఆచార్య దేవోభవ - అతిథి దేవోభవ



**కె. అంజయ్య**

**AEH - 13**

# కా "లేజి"



సింధు : ఈ రోజు ఎందుకో చాలా హుషారుగా, చలాకీగా ఉంది. అసలు విషయ మేమిటో కనుక్కుందామని సంధ్య - అదే సింధు వాళ్ళ పక్కింటమ్మాయి వచ్చింది.

సంధ్య : సింధూ, నిన్నట్నుంచి చూస్తున్నాను. ఎప్పుడూ లేనిది ఇంత సంతోషంగా ఉన్నావు. ఏంటి విషయం?

సింధు : సంధ్యా, నా మెడికల్ కాలేజి విద్యార్థి జీవితం మొదలయ్యేది ఈ రోజే. పుస్తకాలు తీసుకొని బయలుదేరుతున్నాను. నా జీవితాశయం త్వరలో నెరవేరబోతుంది. అందుకే ఈ సంతోషం, హుషారు. ఇది నా కాలేజి లైఫ్ మొదటి రోజు.

సంధ్య : కాలేజి లైఫ్ మొదటి రోజ! నిజమే. కాలేజికి వెళ్ళిన మొదటి రోజు అనుభవం క్రొత్తగా, వింతగా ఉంటుంది. ఎక్కడెక్కడి నుంచో వచ్చిన స్టూడెంట్స్ అంతా ఒకే చోట కలిసి చదువుకుంటారు. మళ్లీ కొత్త పరిచయాలు, కొత్త స్నేహాలు, సరికొత్త అనుభవాలు ఎదురౌతాయి. సింధూ, నీ సీనియర్స్‌తో, లెక్చరర్స్‌తో మర్యాదగా నడుచుకో. సీనియర్స్ ర్యాగింగ్ పేరుతో ఏడిపిస్తుంటారు. వారికి ఎదురు సమాధానం చెప్పకుండా జాగ్రత్తగా నడుచుకో. అని హితబోధ చేసింది. సింధూ వాళ్ళ అమ్మ కూడా ఇవే జాగ్రత్తలు చెప్పి కూతుర్ని కాలేజికి పంపించింది.

సింధు కోటి ఆశలతో, తాను చిన్నప్పటి నుండి కంటున్న కలలతో మెడికల్ కాలేజిలోకి అడుగుపెట్టింది. ఆ వాతావరణం అంతా క్రొత్తగా అనిపించింది. ఎంతోమంది పరిచయమయ్యారు. సీనియర్స్‌కు ఆ రోజుతో ఎగ్జామ్స్ ఆఖరుట. రేపట్నించి పరిచయాలు మొదలుపెడతారట అని ఓ స్టూడెంట్ చెప్పాడు. సింధు ఆ రోజు కొత్త పరిచయాల, అనుభవాలతో సరిపెట్టుకుంది. మర్నాడు కూడా అదే ఆశతో కాలేజిలోకి అడుగుపెట్టింది. కానీ కాలేజి గేటు దగ్గరే ఎదురయ్యారు సీనియర్స్ యమభటుల్లాగా. తమ ప్రశ్నలతో సింధును వేధించారు. ఆ రోజే అర్థమయింది సింధూకి కాలేజి అంటే ఏమిటో. ఈ విధంగా నెల రోజులు గడిచాయి. సింధు ఒక రోజు కాలేజికి వెళ్ళనని, భయంగా ఉందని ఏడుస్తూ కూర్చుంది. ఇంతలో సంధ్య వచ్చింది.

సంధ్య : సింధూ, ఏంటి, మునుపటిలాగా హుషారుగా లేవు. కాలేజికి వెళ్ళనన్నావట. నిజమేనా?

సింధు : ఏం చెప్పమంటావ్ సంధ్యా, మొదటిరోజు కాలేజి అంటే ఎంతో ఊహించుకున్నాను. కాని కాలేజిలో ర్యాగింగులు, విద్యార్థుల మధ్య కులమత విభేదాలు, రౌడీయిజం ఎక్కువయి పోయాయి. సీనియర్స్ వారి అర్థం లేని ప్రశ్నలతో మమ్మల్ని వేధించుకు తింటున్నారు. వారి మీద కంప్లైంట్ ఇవ్వాలంటే లెక్చరర్స్‌కు కూడా భయమే. ఎవరు ఏం చేస్తారోనని. ఈ రోజుల్లో కాలేజీ రూపురేఖలే మారిపోతున్నాయి. అందుకే కాలేజికి వెళ్ళాలంటే భయంగా, బాధగా, మొదట లేజీగా ఉంది.

సంధ్య : నిజమే సింధూ, నేడు మన దేశంలో అన్ని కాలేజీల్లోనూ ఇంచుమించుగా ఇదే పరిస్థితి నెలకొంది. పూర్వం రోజుల్లో కళాశాల అంటే నృత్యం, సంగీతం, చిత్రలేఖనం మొదలైన కళలకు నిలయంగా ఉండేది. కాని నేడు కళాశాల అంటే ర్యాగింగ్, రౌడీయిజం లాంటి కళలకు నిలయంగా ఉంది. ఇలాంటి వాటిని ఎదుర్కోవాల్సిన విద్యార్థులే వాటిని పెంచి పోషిస్తున్నారు. ఉజ్వలంగా ఎదగాల్సిన విద్యార్థుల భవిష్యత్తు ఈ ర్యాగింగ్ అనే మహా వృక్షం నీడలో మొగ్గ దశలోనే వాడిపోతుంది.

కాలేజీలో చదివే విద్యార్థుల మధ్య గ్యాప్‌ను పూరించి జూనియర్స్‌ని ఆ కొత్త వాతావరణంలో సీనియర్స్ ఇమిడేలా చూడాలి. అంతేగాని అదే వారి మధ్య ర్యాగింగ్ పేరుతో అడ్డు గోడ కట్టి దూరం పెంచకూడదు. అయినా సింధూ, ఈ ర్యాగింగ్ లనేవి దేశంలో అన్ని కాలేజీలు ఎదుర్కొంటున్న సమస్యే. కాలేజీ జీవితం అంటే ఇలాగే ఉంటుంది. ఇవన్నీ చిన్న చిన్న సమస్యలే. వీటికే ఇలా అయిపోతే రేపు జీవితంలో ఇంతకన్నా క్లిష్ట పరిస్థితులు ఎదుర్కోవలసి ఉంటుంది. విద్యార్థులనే వాళ్ళు సమస్యల్ని ధైర్యంగా ఎదుర్కొని నిలబడాలే తప్ప కాలేజి మానేస్తాను, చదువుకు స్వస్తి పలుకుతాను అని అనకూడదు. మీ సమస్యల్ని మీ విద్యార్థులందరూ కలిసికట్టుగా ప్రిన్సిపల్ గారికి చెప్పి పరిష్కారాన్ని కోరండి. బాధ్యత గల పదవిలో ఉన్న ఆయన మీ బాధల్ని అర్థం చేసుకొని సమస్యల్ని సానుకూలంగా పరిష్కరిస్తారు.

సింధు : నిజమే సంధ్యా, నువ్వు చెప్పింది నిజం. ఎన్నో వేల రూపాయలు తల్లిదండ్రుల చేత ఖర్చు పెట్టించి రాత్రనక, పగలనక కష్టపడి చదివి ఎంసెట్‌లో ర్యాంకు తెచ్చుకున్న మాలాంటి విద్యార్థులకు ఇన్నాళ్ళూ చదువే ప్రపంచమయింది. ఎప్పుడూ ఇలాంటి సమస్యలు ఎదురవ్వలేదు కదా. ఒక్కసారి ఇవన్నీ కొత్తగా అనిపించి భయపడ్డాడు. సంధ్యా, మా సమస్యల్ని మేమందరం కలిసి పరిష్కరించుకుంటాం. నా చిన్ననాటి కలల్ని, నా జీవితాశయాన్ని నెరవేర్చుకుంటాను. ఇలా భయపడి "కాలేజీ" మానేస్తానన్న సింధు శ్రద్ధగా చదివి, సమస్యల్ని అధిగమించి పెద్ద డాక్టరయ్యింది. తన జీవితాశయాన్ని నెరవేర్చుకుంది. "కాలేజీ" అంటే కొత్త ప్రపంచంలోకి అడుగుపెట్టడం. అక్కడ చిన్న చిన్న సమస్యలు ఎదురవ్వడం సర్వ సాధారణం. వీటికే భయపడిపోతే ఎవ్వరూ వారి జీవితాన్ని సార్థకం చేసుకోలేరు. "కాలేజీ" అంటే "లేజీ" గా కాలేజికి వెళ్ళడం కాదు. సంతోషంగా, ఆనందంగా కాలేజీ రోజుల్ని గడిపి కాలేజీ అంటే "కాల్ + ఏజ్" అని కాలేజీ రోజుల్ని జీవితంలో తీపి గుర్తులుగా మిగుల్చుకోవడం.

**N.శైలజ**
*M.C.S. - 36*

# నా ప్రియ భారత దేశం





*"దేశమును ప్రేమించుమన్నా*
*మంచి అన్నది పెంచుమన్నా*
*వట్టి మాటలు కట్టిపెట్టి*
*గట్టిమేల్ తలపెట్టవోయ్" అన్నాడు గురజాడ.*

మనం క్రొత్త శతాబ్దం లోనికి అడుగుపెట్టాం. గడిచిన కాలంలో మన భారత దేశం రాజకీయ, ఆర్థిక, వ్యాపార, వాణిజ్య, విద్య, వైద్య రంగాలలో చెప్పతగినంతటి విజయాలను సాధించలేదని చెప్పవచ్చు. దానికి కారణాలు అనేకం. నాయకుల పట్టుదల, చిత్తశుద్ధి కొరవడడం కొంత వరకు కారణం కావచ్చు.

మన దేశం శక్తివంతమైన దేశాల్లో ముందు భాగాన నిలబడగలదనే విషయంలో ఎలాంటి సందేహం లేదు. మన ప్రస్తుత దేశ సమస్య పేదరికం. మన రాజకీయ నాయకులు కొందరు ఈ విషయమందు మరింత ధ్యాస

నిలపకపోవడం కొంత కారణం. దీనికితోడు కొందరి ప్రజల్లో నెలకొన్న ప్రాశ్చాత్య నాగరికతపై మోజు. భారతీయులు ఏ రంగంనందైనా గొప్పగా రాణించగలరు. ఈ రాణింపులో గుర్తింపే ప్రపంచ దేశాలన్నింటిపైన తమ ప్రభావాన్ని చూపించగల సామర్థ్యం పెంపొందించుకోవడం ఇది మనకు గర్వ కారణం.

మన దేశంలో శక్తి సామర్థ్యాలు చూపగలవారికి తగిన వనరుల లోటు ఏమీ లేదు. వీటిని ఉపయోగించుకొని ప్రజలను చైతన్యవంతుల్ని చేయగలవారే మహనీయులు. వీరిలో మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, మదర్ థెరిస్సా, అరుంధతీ రాయ్ వంటి వారు ముఖ్యులు. ఈ పెద్దలు మన దేశ ఔన్నత్యాన్ని విశ్వాంతరాళాలలో వ్యాపింపజేశారు. తమ కదలికలతో దేశ ప్రజల్ని ఒక్క త్రాటిపై నడిపి సేవా భావాన్ని ప్రజల్లో నింపి మన దేశ మువ్వెన్నెల జండాను ప్రపంచ శిఖరాగ్రాన ఎగురవేశారు.

ఇట్టి భారత దేశాన్ని అన్ని రంగాల్లోను ముందుకు నడిపించడానికి యువత నడుం కట్టాలి. అందుకు గురజాడ వ్రాసిన పై పద్యమే స్ఫూర్తి.

***యస్. రమేష్***
***AET - 9***

# స్నేహం



"స్నేహం" అన్నమాట ఎంత సరళంగా, లలితంగా ఉంటే దాని అర్థం అవసరం అంత మధురమైనదీ, ముఖ్యమైనది. మానవ జీవిత సంగ్రామంలో స్నేహ ప్రభావం ఇచ్చినంత ఉత్సాహం, ఆనందం మరేదీ ఇవ్వలేదు. నిజంగా ప్రాణ స్నేహితులున్న వాళ్ళుంటే మనసుకెంతో తెరిపిగా, హాయిగా ఉంటుంది.

సుఖాన్ని, కష్టాన్నీ మనం స్నేహితులతో చెప్పుకున్నంత తేలికగా, హృదయ పూర్వకంగా మరెవ్వరికీ చెప్పుకోలేము. నిజమైన నేస్తంతో చెప్పుకోలేని రహస్యాలు, విషయాలంటూ ఉండవు. మంచి స్నేహితులన్న అనుభూతి ఎప్పటికైనా మనసుకి ఆనందాన్ని కలిగిస్తుంది. ప్రధానంగా స్నేహంలో ప్రేమించబడడం, విశ్వసించబడడం ముఖ్యం. స్నేహ బంధంతో చిక్కుకున్న ఇద్దరి వ్యక్తిత్వాల మధ్య పటిష్ఠమైన విశ్వాసం, అభిమానం ఉండాలి. ఒక్కసారి ఏర్పరచుకొన్న అభిప్రాయాలు, ఉద్దేశాలు, పరిస్థితుల ప్రాబల్యం వల్ల సడలిపోకూడదు. అవి స్థిరమై ఉండాలి.

ఎంతటి ప్రాణ మిత్రులైనా, ఒక్కోసారి భేదాభిప్రాయాలకు, మనస్తాపాలకు లోనవుతూ ఉంటారు. అలాంటి సమయాలలో ఎవరి అభిప్రాయం వారిది అని సర్దుకుంటే ఆ స్నేహం కలకాలం నిలిచి ఉంటుంది. అలా కాక తన ఉద్దేశాలు, నిర్ణయాలు ఎదుటి వ్యక్తిలోనూ ఉండి తీరాలనుకోవడం అన్యాయం, అసమంజసం కూడా. అలాంటి వ్యక్తులకు తాత్కాలిక స్నేహితులు మాత్రమే ఏర్పడతారు.

అంతేకాక ఏ అవసరానికో స్నేహం చేయడం, లేక ఏ విధంగానో ఆకరించబడి స్నేహం చేసి, తీరా దగ్గరయ్యాక ఎదుటి వ్యక్తిలోని లోపాలు చిన్నవైనా భూతద్దంలో చూసి, ఏ లోపాలూ తమలో లేనట్లు, తాము అన్ని విషయాలలోనూ లోపరహితులైనట్లు ప్రవర్తించడం వల్ల స్నేహం సమసిపోతుంది. కొందరు నయమనుకోండి. ఎదుటి వ్యక్తి గుణగణాలు మనకు ఎందుకో సరిపోలేదని ఊరుకుంటారు. కానీ మరో కోవకు చెందిన వ్యక్తులుంటారు - వారు ఆ కక్షల్ని, ఆవేశాల్ని పెంచుకొని సాధింపులు, హేళనల రూపంలో పరోక్షంగా సాధిస్తూ, స్నేహంగా ఉన్నప్పుడు చెప్పుకున్న రహస్యాలను బహిర్గతం చేసి ఇతరుల పరువు తియ్యడమే కాకుండా వారి మనసులను గాయపరుస్తుంటారు. ఇలా చేస్తే ఆ స్నేహం నిజమైన స్నేహం అనిపించుకోదు.

ఏ స్నేహితులైనా ఒకరి అభివృద్ధిని మరొకరు కాంక్షించాలి. ఎదుటి వ్యక్తి విజయాన్ని తమ విజయంగా భావించి ఆనందించగలగాలి. ఏదైనా విషయం వచ్చినప్పుడు, అది నీ పని లేదా నా పని అని కాకుండా మన పని అనుకొని చేయగలగాలి. ఎప్పటికీ స్నేహం అనేది శరీరం మీద పుట్టు మచ్చలా ఉండాలి గాని, తామరాకు మీద నీటి బిందువులా కాదు. మరి ఆలోచించండి, నిజమైన స్నేహం గురించి...

***ఎ. లక్ష్మీ సురేఖ***
MBA - 19

# మీ చేతి వ్రాతను గురించి...

## (GRAPHOLOGY)



ఒక మనిషి చేతివ్రాతను బట్టి అతని స్వభావాన్ని, అతనిలోని మంచి, చెడు లక్షణాలను గురించి అంచనా వేసే శాస్త్రాన్ని "గ్రాఫాలజీ" (Graphalogy) అంటారు. ఇది సైకాలజీలో ఒక ముఖ్య భాగం.

మనిషి వ్యక్తిత్వాన్ని, మానసిక సితిని, అంతరత అర్హతలను, బలహీనతలను, కళలను చూపించే దర్పణం చేతివ్రాత. మానసిక వ్యాధులను కూడా చేతివ్రాత ద్వారా తెలుసుకొనవచ్చు. ప్రతి నిత్యం మనకు ఎంతో మంది స్నేహితులు, క్రొత్త మనుషులు తారసపడుతుంటారు. అయితే ఆయా వ్యక్తుల స్వభావాన్ని అప్పటికప్పుడు అంచనా వేయలేం. ఆ వ్యక్తి చేతి వ్రాతను బట్టి మనం అతని స్వభావాన్ని **85%** వరకు అంచనా వేయవచ్చు. అక్షరాల సైజును బట్టి, వ్రాసే విధానం ద్వారా మనం అతని లేక ఆమె గుణగణాలను తెలుసుకొనవచ్చు.

**I.** పెద్ద అక్షరాలు వ్రాసేవారు

1. వీళ్ళలో ఒక ఛాలెంజ్‌ను ఎదుర్కొనాలి అనే తపన ఎక్కువగా ఉంటుంది.
2. వీళ్ళు సాధారణంగా ఆశావాదులు **(Optimist)** గా ఉంటారు.
3. వీరు దాన గుణాన్ని కలిగి ఉంటారు.
4. వీరు కొద్దిగా గర్విష్ఠులై ఉంటారు.
5. క్రమశిక్షణను వీళ్ళు ఇష్టపడతారు. కాని వీరు మాత్రం క్రమశిక్షణలో మెలగలేరు.
6. వీళ్ళు అమాయకులు, అసలు వీళ్ళకు **tact** తెలియదు (ఎదుటివాళ్ళను బుట్టలో వేసుకొనే విధానం తెలియదు).
7. వీరు తెలివితేటలు కలిగి ఉంటారు. చెప్పినదానిని, విన్నదానిని వెంటనే అర్థం చేసుకోగలరు.
8. వీరు భక్తిపరులై ఉంటారు. కాని అల్లరి చేయడం, వ్యంగ్యంగా మాట్లాడడం అన్నా వీరికి ఇష్టం.
9. వీరి అభిప్రాయాలు క్షణక్షణానికి మారుతూ ఉంటాయి.

**II.** మీడియం సైజు అక్షరాలు వ్రాసేవారు

1. వీళ్ళు ఒక వెరైటీ వ్యక్తులు. ఎవరికీ అర్థం కారు. అందం, ప్రేమ, సౌశీల్యం, మంచితనం, కరుణ, కోపం, విసుగు, కరుకుతనం, పట్టుదల వంటి రకరకాల పరస్పర విరుద్ధ లక్షణాలు వీరిలో కనిపిస్తాయి.
2. సంప్రదాయం, సంస్కృతి, సాధారణ జీవితాన్ని వీరు ఇష్టపడతారు.
3. వీళ్ళు చేసే పని మీద వీరికి నమ్మకం ఉండదు.
4. వీరికి అమోఘమైన తెలివితేటలు ఉన్నా ఒక్కోసారి తేలికగా మోసపోతారు.

**III.** చిన్న సైజు అక్షరాలు వ్రాసేవారు

1. వీరు నెమ్మదస్తులు, మర్యాద తెలిసినవారై ఉంటారు. ప్రచారం **(publicity)** అంటే వీరికి ఇష్టం ఉండదు.
2. వీరికి ఆత్మన్యూనతా భావం **(inferiority complex)** చాలా ఎక్కువ. తమ చుట్టూ తాము చిన్న ప్రపంచం

సృష్టించుకొని అందులోనే ఉండిపోవాలి అనేది వీళ్ళ మనస్తత్వం.

3. వీరికి ఏకాగ్రత అమోఘం. ఆలోచనా శక్తి అద్భుతం. బాగా చదువుతారు.
4. డబ్బు విషయంలో జాగ్రత్తపరులు.
5. ఆడంబరంగా ఉండడాన్ని ఇష్టపడరు. సామాన్యంగా, సౌమ్యంగా ఉండడం వీరికి ఇష్టం. సెంటిమెంటు ఎక్కువ.

**IV. అక్షరాలు అదిమిపెట్టి వ్రాసేవారు**

1. వీరు మానసికంగా చాలా ధైర్యవంతులు.
2. పట్టుదల కలిగిన వ్యక్తులు, వీళ్ళపై వీరికి కంట్రోల్ ఎక్కువ. ధైర్యవంతులు. వీరిలో మాట్లాడడం చాలా కష్టం.

**V. అక్షరాలు తేలికగా వ్రాసేవారు (పేపర్ పై అక్షరాలు అంటీ అంటనట్టుగా వ్రాసేవారు)**



1. వీరు సున్నితమైన మనస్కులు.
2. వీరికి దానగుణం మిగిలిన వారికంటే ఎక్కువ.
3. వీరికి కోపం ఎక్కువ. ప్రతి చిన్న విషయానికి కోపం తెచ్చుకుంటారు.

**VI. అక్షరాలు కుడివైపుకు వంచి వ్రాసేవారు**

1. ఇతరుల్ని వీరు త్వరగా ఆకర్షిస్తారు.
2. వీరిలో స్నేహభావం ఎక్కువ.
3. క్రొత్త వాతావరణానికి త్వరగా అలవాటు పడతారు.

**VII. అక్షరాలు ఎడమ వైపుకి వంచి వ్రాసేవారు**

1. మంచి జ్ఞాపక శక్తి, అతి జాగ్రత్త, పట్టుదల కలిగిన వ్యక్తులు.
2. వీరు నిజాయితీ పరులు.
3. కొంచెం సెన్సిటివ్‌గా ఉంటారు.

**VIII. అక్షరాలు నిటారుగా వ్రాసేవారు**

1. ఈ తరహా వ్యక్తులు ప్రాక్టికల్ మనుషులు.
2. సెంటిమెంట్స్ చాలా తక్కువ.
3. వీరిపై వీళ్ళకి కంట్రోల్ ఉంటుంది.

M. Mariyadas, M.Sc.
Lecturer in Mathematics
Andhra Loyola College, VIJAYAWADA

**IX. *వ్రాయడం మొదలుపెట్టినప్పుడు తిన్నగా వ్రాసి తర్వాత వ్రాసే కొలదీ పైకి వెళ్ళేవారు***

*సాధారణంగా వీరికి కోపం ఎక్కువ. పొగడ్తలకు తేలికగా పొంగిపోతారు.*

*ఆత్మ స్థైర్యం కొంచెం ఎక్కువ. ఇతరులపై అధికారం చెలాయిస్తారు.*

**X. *వ్రాసే కొలది క్రిందికి వెళ్ళేవారు***

*నిరాశాపరులు. కాని వీరు చాలా మంచివారై ఉంటారు. గర్వంగా ప్రవర్తించే వాళ్ళంటే వీళ్ళకు గిట్టదు.*

*నేను మీకు పైన వివరించిన విషయాలు Graphology అనే సముద్రంలో ఒక నీటి బిందువుతో సమానం. ఈ విషయాన్ని చదివి ఎవరు ఎటువంటి వారో గుర్తించవచ్చు.*

**ప్రవీణ్ దత్ ఆర్.**

*NZ - 13*

# I.T. రంగంలో కొత్త మంత్రం - ఇ. లెర్నింగ్

ఇన్ఫర్‌మేషన్ టెక్నాలజీ రంగంలో ఆన్‌లైన్ ఎడ్యుకేషన్, లేదా ఇ. లెర్నింగ్ అంతర్జాతీయంగా విశేష ప్రాధాన్యత సంతరించుకొంటోంది. రానున్న రెండు సంవత్సరాలలో ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ 1. 7 మిలియన్ డాలర్ల విలువను అధిగమిస్తుందని ఇంటర్నేషనల్ డాటా కార్పొరేషన్ ఒక డాక్యుమెంటరీలో పేర్కొంది. అనేక డాటా కామ్‌లు ఇ. లెర్నింగ్ సైట్‌లను ఏర్పాటు చేస్తున్నాయి. బ్యాండ్ విడ్త్ సామర్థ్యం, కనెక్టివిటీని బట్టి ఇ. లెర్నింగ్ అభివృద్ధి చెందుతుందంటున్నారు. పాఠశాలల్లో ప్రస్తుతం సాగుతున్న బోధనా పద్ధతుల్లో మార్పులు రావాలి. మల్టీమీడియా ఏనిమేషన్ ద్వారా పాఠ్యాంశాల బోధన ఆకర్షణీయంగా తీర్చి దిద్దాలి. ఈ మెథడాలజీ కోసం రాత పద్ధతులను అభివృద్ధి చేయాల్సి ఉంటుంది. దూర విద్యలాగే ఇ. లెర్నింగ్ విధానం ఉంటుందని చాలామంది భావిస్తారు. "ఇ. లెర్నింగ్ ప్రత్యేకమైన విద్యాబోధనా వ్యవస్థ" అని ఐ.టి. నిపుణులు చెబుతున్నారు. ఇంటర్నెట్ అందరికీ అందుబాటులోకి వచ్చిన తరువాత

ఇ. లెర్నింగ్‌కు డిమాండు పెరుగుతుంది.
బాండ్ విడ్త్తింగ్ సమస్యలు ఉన్నాయి.
డిస్‌కనెక్ట్ అయితే విద్యార్థులు సమస్యలు
లెర్నింగ్ సాఫ్ట్‌వేర్ హౌసన్ కు
మెటీరియల్ సెట్ ద్వారా లభిస్తుంది.
అనుభవం లేనివారు ప్రారంభించారు.
ద్వారా ఇ. లెర్నింగ్‌ను డెలివరీ
ఐ. టి. ప్రోగ్రామ్స్‌కే ఇ. లెర్నింగ్
వర్సిటీ. కామ్. ఆపేటెక్స్ కు చెందిన
పాపులర్ సైట్స్‌గా పాపులర్
వర్సిటి. కామ్ ద్వారా కోర్సుల



మల్టీమీడియా ఫైల్స్ డౌన్ లోడింగ్‌లో
35 నిమిషాల్లో మూడుసార్లు ఎక్సిన్
ఎదుర్కొంటారు. యూనివర్సిటీలు ఇ.
సహకరించినపుడే ఇ. లెర్నింక్
చాలా వరకు ఇ. లెర్నింగ్ సైట్స్‌ను
విద్యా రంగంలో ఉన్నత విధానం
చేస్తారన్న నమ్మకం లేదు. ఇప్పుడు
పరిమితమైంది. నిట్ కు చెందిన నెట్
ఆప్ టెక్నోలైన్ వర్సిటీ. కామ్‌లు
అవుతున్నాయి. ఆప్కో టెక్నో లైన్
వివరాలు ఎడ్యుకేషన్ న్యూస్

తెలుసుకోవచ్చును. ఆప్‌టెక్ లోటస్, విప్రోల భాగస్వామ్యంలో ప్రముఖ బిజినెస్ స్కూల్స్‌లో టై అప్ అయ్యేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తుంది. ఆన్‌లైన్ అండ్ కంటిన్యూయింగ్ ఎడ్యుకేషన్ సమాచారంపై నెట్ వర్సిటి. కామ్ విశిష్ట సేవలు అందిస్తుంది. ఐ. టి. విద్యార్థులు నిపుణులకు ఈ డాటా కామ్ ఎంతో ఉపయోగం. నాన్ ఐ.టి. కోర్సులను ఇ. లెర్నింగ్ ద్వారా పాపులర్ చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. దూర విద్యలో తరగతులకు తప్పనిసరిగా హాజరు కావాలి. ఇ. లెర్నింగ్‌లో ఈ అవసరం ఉండదు. వెబ్‌సైట్ ద్వారా ఇంటరాక్ట్ కావచ్చును. పాఠశాల పాఠ్యాంశాలతో సంబంధం లేని విధంగా వెబ్‌సైట్‌లు ఉంటున్నాయి. ఏనిమేటెడ్ పాఠాలను ఇంగ్లీషు, స్థానిక భాషల్లో ఆకర్షణీయంగా రూపొందించాలి. ఉన్నత విద్యను ఇ. లెర్నింగ్‌కు కన్వర్ట్ చేయాలి. వివిధ సాంకేతిక కోర్సులను ఇ. లెర్నింగ్‌కు అనుసంధానం చేయాలి. ల్యాబొరేటరీ సదుపాయాలు లేని పాఠశాలల్లో ఇ. లెర్నింగ్ ఇంటరాక్టివ్ ల్యాబ్స్‌లా పనిచేస్తూ ఎంతో ఉపయోగపడతాయి.

***J. ప్రసాద్***
*No. 69*

# ప్రకృతి - గురువు

ఉషోదయపు తొలివెచ్చని కాంతిలో రేకులు విప్పే గులాబీలు, రాత్రంతా కురిసిన వెన్నెలలో పచ్చని ఆకులపై రాలి పవళించే మంచు ముత్యాలు, చిరుకొమ్మలు చాటున భూపాల రాగాన్ని శృతి చేసుకునే పక్షుల కిలకిలారావాలు, పయనించే సూర్యునికి తలలు వంచి వెంబడించే ప్రొద్దుతిరుగుడు పువ్వులు ... నిర్వచించగలమా ప్రకృతిని ఒక్క మాటలో! ఓ ఇంద్ర ధనుస్సు, ఓ పారిజాతం, ఓ హిమవత్పర్వతం, ఓ జలపాతం ... ఇవన్నీ ప్రకృతిలోని భాగాలే. వీటన్నిటి అపురూప, అద్భుత కలయికే ప్రకృతి.

మానవ చరిత్రలోని మొదటి పుట నుండి ఈ నిమిషం వరకు ప్రకృతి తానే గొప్ప గురువునని నిరూపించుకుంది. అదే వాస్తవం కూడా. ప్రకృతిలోని విశేషాలను ఒక్కొక్కటిగా కాకుండా ఒకే సమూహంగా మనం నిశితంగా పరిశీలిస్తే అందులో ఒక క్రమబద్ధత, లయబద్ధత కలిగిన సంయమనం ద్యోతకమవుతుంది. చక్రభ్రమణంలో తప్పనిసరిగా వచ్చే ఋతువులు, గీత గీసినటుగా విడిపోయే పగలు, రాత్రిళ్ళు, పున్నమి చంద్రుడు, గ్రహణం విచిడిన సూర్యుడు ... ఇవన్నీ ప్రకృతి మానవునికి నేర్పే ఖగోళ, భూగోళ, జీవశాస్త్రాలే.

జంతువులు, పక్షులు క్రమం తప్పకుండా పాటించే వలస పదతుల నుండి పురాతన మానవుడు మొట్టమొదట నేర్చుకున్న పాఠం "సుస్థిరత."

మానవ పరిణామ సిద్ధాంతానికి తండ్రి వంటివాడైన చార్లెస్ డార్విన్ తన పుస్తకంలో ప్రతిపాదించిన "బలవంతుడిదే రాజ్యం" అన్న సిద్ధాంతాన్ని మానవుడు అంతకు శతాబాల పూర్వమే ప్రకృతి నుండి నేర్చుకొని తన మనుగడ కోసం విరామం లేని జీవన పోరాటం చేయక తప్పదని గ్రహించాడు. తనను తాను కాపాడుకో వలసిన అవసరం నుండి మానవుడు ప్రకృతిని అన్వేషిస్తూ, విశేషిస్తూ తన ధీశక్తితో, బుద్ధి బలంతో దీర పోరాటాన్ని, ప్రయాణాన్ని జరిపి ఈనాటి 'నాగరికత' అనే పదానికి అర్థాన్ని నిర్వచించగలిగాడు.

ప్రకృతిలోని అనివార్యమైన మృత్యువు మానవుని ఆధ్యాత్మికత వైపు నడిపిస్తే, అదే ప్రకృతిలోని సహజమైన శబ్దాలు, అంటే ఆకాశపు గర్జన, గాలి ఈలలు, జలపాతపు హోరు, తుమ్మెదల ఝుంకారాలు ... ఇలాంటివన్నీ సున్నితమైన సంగీత శాస్త్రానికి మానవుని మనస్సులో పునాది వేశాయి.

శ్రమిస్తే శ్లాఘించి, దారి తప్పితే దండించే ఒక ఉపాధ్యాయునిలాగే ప్రకృతి కూడా తన భువన మోహన సౌందర్యంతో జీవకోటి మనస్సులను రంజింపజేయనూ గలదు, తన భయోత్పాత విన్యాసాలతో భీతిల్లించనూ గలదు.

ప్రకృతిలోని వరాలకు తానే రారాజునని గర్వించిన మానవునికి అకస్మాత్తుగా వచ్చే పెను తుఫానులు, బ్రద్దలయ్యే అగ్ని పర్వతాలు అతని వైఫల్యాన్ని గుర్తించేలా చేశాయి. క్రమశిక్షణ పాఠాన్ని మనస్సుకు హత్తుకొనేలా మానవునికి నేర్పగలిగినది ప్రకృతి మాత్రమే.

ప్రకృతి నేర్పిన ఈ పాఠమే భగవంతుడు అన్న నామానికి రూపాన్ని ఇచ్చి మతం అనే సిద్ధాంతాన్ని కనిపెట్టి భక్తి వలన పొందగలిగే శక్తిని మానవునికి ఇచ్చింది.

చెట్టు నుండి క్రిందపడిన ఒక ఆపిల్ పండు నుంచి ఐజక్ న్యూటన్ గురుత్వాకర్షణ సిద్ధాంతాన్ని రూపొందిస్తే, ఆర్కిమెడీస్ తన శరీరపు బరువు వలన పైకుబికిన నీటి నుండి ఆర్కిమెడిస్ సూత్రాన్ని ప్రపంచానికి అందించాడు. పెరుగుతున్న భూగోళపు వేడి, ఓజోన్ పొరలో ఏర్పడుతున్న రంధ్రం . . . ఇవన్నీ ప్రకృతి మానవునికి చేస్తున్న హెచ్చరికలే.

మనం సంస్కృతంలో ఒక ఉత్తమ ఉపాధ్యాయుని చూడవచ్చు. ఆంగ్లంలో, గణితం వంటి అన్ని శాస్త్రాల్లోనూ చూడవచ్చు. కాని అన్ని శాస్త్రాలనూ తనలోనే ఇముడ్చుకొని, ప్రతి శాస్త్రజ్ఞునికి పరిశోధనా కేంద్రంగా విరాజిల్లుతున్న ప్రకృతి అందరికంటే ఉత్తమ గురువు.

**జి. వేణు రత్న కుమారి**

*DZ - 06*



# అమ్మ



*నాస్తికుడైనా - ఆస్తికుడైనా; ధనికుడైనా - దరిద్రుడైనా*
*పండితుడైనా - పామరుడైనా ; మానవ సమాజంలో ఎవరైనా*
*ఈ సృష్టి కొనసాగడానికి కారణం - 'అమ్మ' అని మరోమాట లేకుండా ఆమోదిస్తాం*
*కనిపించే దైవం అమ్మ - అందుకే అమ్మని మించిన దైవం లేదు*

సృష్టిలో నున్న జీవరాసులన్నింటిలో ప్రత్యేక స్థానాన్ని నిలబెట్టుకోగలిగింది 'అమ్మ.' మనస్సు, మేథాశక్తి ఉన్న మానవాళిలోనే కాక పశుపక్షాదులలో కూడా అమ్మ ప్రేమకు ప్రాముఖ్యత ఉంది. మానవునిలా ఆలోచించలేని జంతువుని సైతం కదిలించగల శక్తిగల అమ్మ గుణగణాలను ఏ చిత్రకారుడు కూడా స్పష్టంగా గీయలేకపోయాడు. కారణం, అమ్మలోని ప్రేమానురాగాలు భావానికి అందనంత ఉన్నతమైనవి.

అమ్మకు ఆది రూపం స్త్రీ. స్త్రీకి భూదేవికున్నంత సహనం ఉంటుంది. కానీ ఆ స్త్రీ మూర్తి మాతృత్వం పొందిన క్షణాన తనలోని సహనాన్ని రెండింతలు చేసుకుంటుంది. అప్పటిదాకా గుప్పెడు ఉన్న ఆమె హృదయం ఆకాశమంత అవుతుంది. అట్టి రూపాన్ని దాల్చిన ఆమెను "అమ్మ" అని పిలుస్తాం. అమ్మ అనే పదంలోని 'అ' ఆమెలోని ఆకాశమంత హృదయాన్ని సూచిస్తుంది. 'మ్మ' అనే అక్షరం భూదేవికున్న సహనానికన్నా మిన్న అని సూచిస్తుంది. కనిపించని దైవం మన అందరిలో ప్రాణాన్ని నింపుతున్నాడని అంటే ఆ మాటను ఖండించేవారు ఎందరో ఉన్నారు. కానీ అందరికీ జన్మనిస్తున్న అమ్మే అసలైన దైవం అని అంటే అందరూ మోదంతో ఆమోదిస్తారు. గుండెలోని రక్తానికి ప్రేమను జోడించి స్వచ్ఛమైన పాలుగా మార్చి పసివానికి ఆహారంగా ఇచ్చి పోషిస్తుంది అమ్మ. అట్టి అనురాగమయి, అమృత స్వరూపిణి అయిన అమ్మకు మన సంప్రదాయం ప్రాచీన కాలం నుండి ప్రథమ స్థానాన్ని ఇస్తున్నది. జన్మ భూమిని కూడా మాతృభూమి అని పిలవడంలో ఆమెకు మనమిస్తున్న విలువ తెలుస్తూనే ఉంది. మాతృస్వామ్య కుటుంబాలనేవి మన చరిత్రలో కనబడుతున్నాయి. దాన్నిబట్టి మన సమాజం పూర్వం నుండి అమ్మకు అగ్రస్థానం ఇస్తున్నదని చెప్పడం స్తవం కాదు, వాస్తవం.

కాల ప్రవాహంలో కలుషం అంటక మిగిలింది అమ్మ. కానీ ఈ ఆధునిక సమాజంలో అమ్మ తనకున్న విలువను కొంతమేరకు కోల్పోతున్నది అని అనడం ఎంత వరకు సమంజసం అని ఆలోచిస్తే అది సత్యదూరం కాదనిపిస్తుంది. అమ్మ స్థానం ఈ స్థితికి చేరడానికి కారణం ఏమిటి? సమాజంలో చోటు చేసుకున్న మార్పులా? అక్షరం నేర్చిన మనిషి అర్థం కోసం పరుగులు తీయడమా? అనేది బదులు లేని ప్రశ్నగా మిగిలిపోయింది నేటి ప్రపంచం ముందు. ఈ హైటెక్ అమ్మ ప్రేమలో స్వచ్ఛతా, మాధుర్యం తగ్గాయా? లేక హైటెక్ బిడ్డలు తల్లిపై చూపించే ప్రేమ, గౌరవం తగ్గాయా? అసలు ఈ స్థితికి కారణం ఎవరు?

ప్రసవ వేదనను భరించి ప్రాణాన్ని ఫణంగా పెట్టి మరో ప్రాణికి జన్మనిచ్చే అమ్మ ఈ కాలంలో నొప్పినెరుగని సుఖ ప్రసవం కావాలని కోరుకుంటూ దాని కోసం ఎంత డబ్బు ఖర్చు పెట్టడానికైనా సిద్ధమవుతుంది. స్తన్యం ఇచ్చి పోషించవలసిన అమ్మ సౌందర్యం తగ్గిపోతుందని డబ్బా పాలతో శిశువును పెంచుతుంది. పసివాడికి తొలి పలుకులు నేర్పవలసిన అమ్మ పసివాడి గోల పట్టించుకోక ఆఫీసుకు పరుగులు తీస్తుంది. బుడి బుడి నడకలతో తప్పటడుగులు వేస్తూ పొడిపొడి మాటలు మాట్లాడుతున్న వాడిని చూచి మురిసిపోవలసిన అమ్మ అందుకు భిన్నంగా వాడిని ఇంగ్లీషు కాన్వెంట్‌లో చేర్పించడానికి తొందరపడుతుంది. డాలర్ల వేటకు తన బిడ్డను సంసిద్ధునిగా తీర్చిదిద్దడంలో నిమగ్నురాలౌతుంది.

నాటి నుండి అమ్మ పాలలోని మకరందాన్ని, అమ్మ ప్రేమలోని మాధుర్యాన్ని చవిచూడని ఆ శిశువు బడి నుండి తిరిగి వచ్చి అమ్మను ఆయాలుగానో, లేక మరో టీచర్ గానో తన పసి గుండెలో ముద్రించుకుంటున్నాడు. తనకు ఇష్టం లేకున్నా అమ్మ మాట కోసం డాలర్ల వేటలో నిమగ్నుడై కన్ను మూసిన అమ్మను చివరి చూపు చూడడానికి కూడా రాకపోగా పెద ఖర్మ నాటికో, తొలి వర్ధంతి నాటికో వచ్చి వీడియో క్యాసెట్‌లో భద్రపరచిన అమ్మ ఖర్మ కాండలను ఒక సినిమా మాత్రంగా చూసి మరునాడే డాలర్ల వేటకై బయలుదేరుతున్నాడు.

ఈ స్థితే మరో కొంత కాలం కొనసాగితే అమ్మ, బిడ్డల మధ్య ప్రేమానురాగాలు సన్నగిల్లడమే కాదు, తుడిచిపెట్టుకుపోవడం ఖాయం. సృష్టికి మూలమైన అమ్మ అనే అపురూప వ్యక్తి కనుచూపు మేరలో కనిపించకుండా పోతుంది. అప్పుడు సృష్టి అనేదే మిగలదేమో సుమా! కనుక నీవూ, నేనైనా అమ్మను గౌరవిద్దాం. ఆమె ప్రేమను ఆస్వాదిద్దాం. ఆమెకు మన హృదయాలలో అగ్రస్థానాన్నిద్దాం.

***P.V. బాలసుబ్రహ్మణ్యం (Bhancy)***
***NEH - 16***

# N.S.S. సేవలు

మన కళాశాలలోని N. S. S. విద్యార్థులు ఈ సంవత్సరం కూడా సేవా కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొన్నారు. డాక్టర్ చల్లా శ్రీ రామచంద్రమూర్తి, శ్రీమతి T. రోజ్‌మేరీ, శ్రీ P. శ్రీనివాస శాస్త్రి గార్లు మూడు యూనిట్లకు ప్రోగ్రాం ఆఫీసరులుగా వ్యవహరిస్తున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ పీటర్ రాజ్, డిగ్రీ విభాగం వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ రెక్స్ ఆంజిలో వంటి పెద్దల సహాయ సహకారాలతో జాతీయ సేవా పథకం, సేవలు కొనసాగిస్తున్నారు. నాగార్జున విశ్వవిద్యాలయం N. S. S. కో - ఆర్డినేటర్ శ్రీ Z. విష్ణువర్ధన్ ఈ సేవా కార్యక్రమాల్ని పర్యవేక్షిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పిలుపునిచ్చిన పచ్చదనం - పరిశుభ్రత వంటి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్న విద్యార్థులు బాలల దినోత్సవం ఆనందమయంగా నిర్వహించారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ నిర్వహిస్తున్న NTR కాలనీలో ఉన్న బాలభవన్ లోని పిల్లలందరికీ ఆటపాటల పోటీలు నిర్వహించి, పుస్తకాలు, పెన్సిళ్ళు, అట్టలు మొదలైన బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఫాదర్ రెక్స్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విజయ మేరి అంధ బాల బాలికల పాఠశాలలో కూడ విద్యార్థులకు N.S.S. వలంటీర్లు బహుమతులు అందజేశారు.

ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఎయిడ్స్ వ్యాధి గురించి ప్రజల్లో చైతన్యం కలిగించడానికి నిర్వహించే ఊరేగింపులో మన వాలంటీర్లు 200 మంది పాల్గొన్నారు. ఈ ర్యాలీకి నగరంలోని వివిధ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు వేలాదిగా పాల్గొన్నారు. దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న పోలియో వ్యాధి నిరోధక పల్స్ కార్యక్రమానికి మా కళాశాల నుండి వందమంది విద్యార్థినీ విద్యార్థులు గుణదల, పటమట ప్రాంతాల్లోని వివిధ కేంద్రాలలో సేవలనందించారు.

దానాలన్నింటిలోకీ రక్తదానం గొప్పది. నగరంలోని వివిధ ఆసుపత్రులలో కొన ఊపిరిలో కొట్టుమిట్టాడుతున్న రోగులకు రక్తదానం చేయడం మా N. S. S. వారంటీర్లకు ప్రీతికరమైనది. వీరిలో P.వరప్రసాద్ DP - 54, క్లిట్ డేవిస్ NGH - 18, గడ్డం అచ్చయ్య AP - 44, కులదీప్ మింజ్ AGH - 15, రోషన్ కె రెట్టా No. 8, D. భరత్ రాజ్ RH - 38, K. మహా సుభాని TA - 78, R. రమేష్ TA - 68, R. సమీర్ డంగ్ డంగ్ AEH, గడ్డం సాంబశివరావు NET -14, వెంకటేశ్వరరావు NET - 7 మొదలైనవారు రక్తదానం చేశారు.

***CH . సురేష్ DET - 18***

# ప్రేమ కోసం - సినీ మషాలా

అనగనగా ఒకరోజు. ఆ రోజు బొంబాయిలో మా స్నేహితుల ఇంట్లో పెళ్ళి, ఆ పెళ్ళి లో నిన్ను చూశాను. **Love at first sight** అన్నట్లు నిన్ను చూడగానే ప్రేమదేశం లోనికి అడుగుపెట్టాను. నాది ప్రేమించే మనసు కావడం వల్ల నిన్ను చూసినప్పటి నుండి నేను ప్రేమిస్తున్నాను. నా మనసులో మాట నీతో చేప్పాలనుకున్నాను. కానీ, ఆ పెళ్ళి సందడి లో నిన్ను కలవలేక పోయాను. నీవు కనిపించక ఆ రోజు నుండి క్షణమొక యుగం లాగా గడుపుతున్నాను. క్షణక్షణం నా మదిలో నీ ఆరాధన చేస్తున్నాను. నిద్రలో వచ్చే మెరుపుకలలో నువ్వు గులాబి లా నా హృదయాన్ని హత్తుకుపోతుంటే మనసా కవ్వించకే అని సరిపెట్టుకున్నాను. మనమిద్దరం జోడి కట్టుకొని ప్రేమ జంటలా ఉల్లాసంగా ఆకాశవీధిలో ఊయల ఊగుతున్నట్లు కలలు కంటున్నాను. నా హృదయంలో నిదురించే చెలి నువ్వే నా ఆరో ప్రాణం ప్రియా ఓ ప్రియా నా హృదయం అనే కోవెల లో నీ రూపాన్ని ప్రతిష్టించుకున్నాను. ప్రియా నిన్ను ఒక్కసారి చూడాలని ఉంది. హలో ఐ లవ్‌యూ అని చెప్పాలని ఉంది. నీ ముద్ద మందారం లాంటి అందం నన్ను ప్రేమఖైదీ ని చేసింది. నాలో ప్రేమాగ్ని ని లేపి నన్ను మజ్ను ని చేసింది. నీ ప్రేమ మందిరం లో నాకు కాస్త చోటివ్వు. అదే నువ్వు నాకిచ్చే ప్రేమ కానుక. నాకు కొంచెం మనసిచ్చి చూడు. నిన్ను ప్రేమ పల్లకి లో విహరింపజేస్తాను. మనం ప్రేమదేశం లోని ప్రేమనగర్ లో ప్రేమాలయం నిర్మించుకుందాం. నేను ప్రేమ పూజారి లా ఉంటూ నీకు ప్రేమాభిషేకం చేస్తూ నిన్నే ప్రేమిస్తా. నీకోసం తాజ్‌మహల్ నిర్మించి ప్రేమంటే ఇదేరా అని నిరూపిస్తా. అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి లా మన మధ్య ఈ ఎడబాటు ఎంతకాలం. ఏనాటికైనా నువ్వు వస్తావని ప్రేమ బాటసారి లా నీకోసం ఎదురు చూస్తున్నాను. మన ప్రేమబంధం గట్టి పడడం కోసం నిన్నే ప్రేమించి పెళ్ళాడుతా. నా ప్రేమ పుస్తకంలో మన ప్రేమ కథను అన్నమయ్య లా భావిస్తాను. నిన్ను ఎంతగా ప్రేమిస్తున్నానో చెప్పడానికి భాషలేదు, ఆశే తప్ప. నువ్వే నా ప్రాణం, నువ్వే నా సర్వస్వం. నువ్వు లేని నాకు శూన్యం.



ఓ శుభముహూర్తం వేళ పెళ్ళి పందిరిలో పెళ్ళి పీటలు మీద దేవుడు ఆశీస్సులతో వేద మంత్రాల సాక్షిగా నిన్నే పెళ్ళాడుతా. నీ మెడలో తాళిని కట్టి నా జీవితంలోకి నీకు సుస్వాగతం పలుకుతాను. ఈ రోజు ప్రేమికుల రోజు. నా మనసులో మాటని, హృదయంలోని భావాల్ని తొలిప్రేమలేఖ గా మలచి వ్రాశాను. నీ ప్రేమికుడు

***వాడపల్లి సత్యనారాయణ***

***AO - 26***



# అష్టావధానం

***నారాయణమ్ సురేష్ బాబు,***
M.A. (Tel.); M.A. (san.)
సంస్కృత అధ్యాపకుడు

అవధానం అంటే చిత్తైకాగ్రత. అంటే మనసును కేంద్రీకరించడం. దీనికే తత్పరత అనే అర్థం కూడా ఉంది. ఏకాగ్రతకు భంగ హేతువు లెన్ని ఉన్నా మనస్సును అన్యథా చలింపనీయక ఆవశ్యక విషయంపై కేంద్రీకరించడం అవధాని ముఖ్య కర్తవ్యం. అవధానం గలవాడు అవధాని. ఈ పదం మొదట వేద విద్వాంసులకు వాడబడింది. వేద మంత్రాలు స్వర ప్రధానం కలవి. కాబట్టి వేద మంత్రోచ్చారణ సమయంలో స్వరాపరాధం కలుగకుండా వేదర్షులు అవధానం వహించేవారు. అందువల్ల అవధానమనే పదం వేదాలలో సార్థకమైంది. క్రమంగా ఈ అవధాన కళ వేద రంగం నుంచి సాహిత్య రంగానికి ప్రాకి గౌరవ సత్కారాలు పొందింది. దానినొక సాహిత్య కళగా గీర్వాణాంధ్ర కవులు పోషించారు.

ఆలంకారికులు కవిత్వాన్ని ఆశు, మధుర, చిత్ర, విస్తర కవితలుగా విభజించారు. అందులో ఆశు కవిత వేగంగా చెప్పే కవిత. దాని శాఖయే అవధాన కవిత. అచ్చమైన ఆవేశంతో, నిరాడంబరంగా, రమణీయంగా, ధారావాహినిగా చెప్పే కవిత్వం ఆశు కవిత్వం. తెలుగు సాహిత్యంలో ఆశు కవిత్వం చెప్పిన కవులు ఎందరున్నప్పటికీ, జంట కవులుగా ప్రసిద్ధికెక్కిన తిరుపతి వేంకట కవులే అగ్రగణ్యులు. జంట కవులుగా ఆశువును మొట్టమొదటిసారి నిర్వహించినదీ వారే. జాతికి కవితా చైతన్యాన్ని ఆశు కవిత్వంలో కలిగిలించింది వారే.



ఈ అవధాన కళ సంఖ్యననుసరించి అష్టావధాన, శతావధాన, ద్విశతావధాన, సహస్రావధాన, మహా సహస్రావధాన, ప్రపంచావధానమని విభజించబడింది. ఇందులో అష్టావధానానికి ఒక ప్రత్యేక స్థానం ఉంది. అష్టావధానమంటే ఒకే సమయంలో ఎనిమిది విషయాలపై బుద్ధిని కేంద్రీకరించడం. కవిత్వం, కావ్య పాఠం, శాస్త్రార్థం, ఆకాశ పురాణం, లోకాభి రామాయణం, చదరంగం, వ్యస్తాక్షరి, పుష్పగణనం అష్టావధానంలో ప్రశస్తమైన అంశాలు. ఈ ఎనిమిది ఏవి అనే విషయంలో పండితుల మధ్య అభిప్రాయ వైవిధ్యాలు ఉన్నాయి. చదరంగం, ఘంటానాదం, గణిత చాతుర్యం, పుష్పగణనం మొదలైనవి అవధానికి ఐచ్ఛికాంశాలు. అయితే అవధానులు తమ అభిరుచి, కౌశలాన్ని బట్టి ఆ ఎనిమిది అంశాలను నిర్ణయించుకుంటారు. ఆధునిక కాలంలో ఈ అష్టావధానం సమస్యా పూరణం, దత్తపది, వర్ణన, పురాణ పఠనం, కావ్య ప్రశంస, నిషిద్ధాక్షరి, అప్రస్తుత ప్రశంస మరియు వ్యస్తాక్షరి (లేక) చదరంగం (లేక) ఘంటానాదం (లేక) పుష్ప గణనాలకు పరిమితమైంది. అవధానంలో ప్రశ్నలడిగే వారిని పృచ్ఛకులంటారు. అష్టావధానంలో పై చెప్పిన ఒక్కొక్క అంశానికి ఒక్కొక్కరి చొప్పున ఎనిమిది మంది పృచ్ఛకులుంటారు. పృచ్ఛకులు అడిగిన ప్రశ్నలకు అవధాని ఒక్కొక్క పాదం చెప్తూ, ఎనిమిది మందికి నాలుగు పర్యాయాలలో పద్యపాదాలు చెప్తాడు. చిట్ట చివరికి ఎనిమిది మందికి అవధాని వారి వారి ప్రశ్నలకు మొత్తం పద్యాన్ని తు. చ. తప్పకుండా చెప్పాలి.

ఆంధ్ర లయోలా కళాశాలలో తెలుగు, హింది, సంస్కృత విభాగాలు సంయుక్తంగా నిర్వహించిన "అష్టావధానం" సహృదయ రంజకంగా, సరసంగా సాగింది. అవధాని శ్రీ కోట లక్ష్మీనరసింహంగారు పృచ్ఛకులు అడిగిన ప్రశ్నలకు సమయోచితంగా సమాధానమిచ్చారు. శ్రీ ప్రభల సుబ్రహ్మణ్య శర్మగారు సంధానకర్తగా నిర్వహించిన ఈ అష్టావధానంలో సమస్యాపూరణకు శ్రీ ఎన్. అప్పన్నగారు, దత్తపదికి శ్రీమతి కె. కుసుమ కుమారిగారు, వర్ణనకు శ్రీమతి డి. వి. తులసిగారు, కావ్య ప్రశంసకు శ్రీ మెట్టా వేంకటేశ్వరరావుగారు, నిషిద్ధాక్షరికి డా. బాపట్ల రాజగోపాల శర్మగారు, అప్రస్తుత ప్రశంసకు శ్రీ పి. వీరబ్రహ్మంగారు, వ్యస్తాక్షరికి డా. జంధ్యాల పరదేశిబాబు గారలు పృచ్ఛకులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి డా. గుమ్మా సాంబశివరావుగారు స్వాగతం పలికారు. డా. సిహెచ్. శ్రీ రామచంద్ర మూర్తిగారు సంధానకర్తను సభకు పరిచయం చేశారు. ఫాదర్ జి. ఎ. పి. కిశోర్‌గారు అవధానిని సభకు పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ సి. పీటర్‌రాజ్ గారు, వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ రెక్స్‌ఆంజిలో గారు, కరస్పాండెంట్ ఫాదర్ ఎ. తెక్కమోరి గారు, అధ్యాపకులు, విద్యార్థి మిత్రులు పాల్గొన్నారు. కళాశాల డిగ్రీ విభాగపు వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్. రెక్స్‌ఆంజిలో గారు మరియు విశ్రాంత వృక్షశాఖ అధ్యక్షులు శ్రీ ఎన్. అప్పన్న గార్లు పృచ్ఛకులను ఉచిత రీతిన సత్కరించారు. పృచ్ఛకుల పక్షాన డా. జంధ్యాల పరదేశి బాబు గారు పద్యరూపంలో స్పందించారు.

# పారిజాతాపహరణము నాడు - నేడు



సాహితీ సమరాంగణ సార్వభౌముడైన శ్రీకృష్ణ దేవరాయల ఆస్థానాన్ని అలంకరించిన అష్టదిగ్గజ కవుల్లో నంది తిమ్మన ఒకడు. పెద్దన తర్వాత ప్రసిద్ధి పొందినవారిలో తిమ్మన ప్రథముడని కొందరి భావం. ఈయనకు ముక్కు తిమ్మన అనే వ్యవహార నామం కూడా ఉన్నట్లు తెలుస్తున్నది. ముక్కు మీద పద్యం వ్రాయడం వల్ల ఈ పేరు వచ్చిందని కొందరు భావిస్తే ఈయన ముక్కు పెద్దదిగా ఉండడం వల్ల ఈ పేరు వచ్చిందని మరికొందరు భావించారు. ఏది ఏమైనప్పటికీ ఈయన కవితా శైలిని గూర్చి "ముక్కు తిమ్మనార్యు ముద్దు పలుకు" అనే ప్రసిద్ధి ఉండడం వల్ల ఈయన ముక్కు తిమ్మన పేరుతో బాగా ప్రచారంలో ఉన్నట్లు చెప్పవచ్చు.

శ్రీ కృష్ణ దేవరాయలకు అంకితంగా ఈయన 'పారిజాతాపహరణము' అనే ప్రబంధాన్ని రచించాడు. ఇందులో ఐదు ఆశ్వాసాలు ఉన్నాయి. సంస్కృతంలోని హరివంశం ఈ ప్రబంధానికి ఆధారం. అయితే మూలానికి భిన్నమైన అనేక కల్పనలు ఈ గ్రంథానికి ఎంతో అందాన్ని చేకూర్చాయని చెప్పవచ్చు. ఈ గ్రంథం వ్రాయడానికి తిమ్మన ప్రత్యేకంగా కారణం చెప్పకపోయినా రాయల అంతఃపురంలో జరిగిన సంఘటన ఆధారంగా ఇది రచించబడిందని లోకంలో ప్రచారం ఉన్నది. రాయలవారి భార్యలలో ఒకతె అయిన తిరుమల దేవి ఒకనాడు తన శయన మందిరంలో రాయల రాక కోసం నిరీక్షించి ఆ రాత్రి ఎంతకూ ఆయన రాకపోవడంతో పాన్పు మీద వ్యత్యస్తంగా పడుకొన్నదట. రాయలు ఆలస్యంగా వచ్చి శయ్య మీద శరీరం వాల్చగా నిద్రావస్థలో ఉన్న తిరుమల దేవి పాదం కృష్ణరాయల శిరస్సును తాకినదట. రాయలు నొచ్చుకొని అక్కడనుండి వెళ్ళిపోయి ఆ మరునాటి నుంచి ఆమె మందిరానికి రావడం మానివేశాడట. ఈ విషయాన్ని తెలుసుకొన్న నంది తిమ్మన కృష్ణ రాయలకు అన్యాపదేశంగా కర్తవ్యాన్ని తెలియజేస్తూ 'పారిజాతాపరహణము' ప్రబంధాన్ని రచించాడట.

నంది తిమ్మన ఏనాడో రచించిన పారిజాతాపరహణం గ్రంథాన్ని ఈనాడు చదవవలసిన అవసరం ఎంత వరకు ఉన్నదనే ప్రశ్న కలగడం సహజం. సాహిత్యం సార్వ జనీనమూ, సార్వ కాలికమూ అయి ఉంటుంది. సాహిత్యం నవ నవోన్మేషమై కర్తవ్యోపదేశంతో, విజ్ఞాన బోధకమై సాగుతుంది. శ్రీకృష్ణునకు సత్యభామ అలుక వల్ల ఏర్పడిన సంకటాన్ని ఆయన ఏ విధంగా తొలగింపజేసుకొన్నాడో ఈ ప్రబంధం స్పష్టం చేస్తున్నది. అదే విధంగా ఈ సమాజంలో ఉన్న గృహస్థుల మధ్య, అంటే భార్యాభర్తల మధ్య ఏర్పడిన చిన్న కలహాలు, అలుకలు, సంకటాలు తొలగించుకోవడానికి ఇలాంటి గ్రంథాలు ఉపకరిస్తాయని చెప్పవచ్చు. సంసార జీవితాలు సాగుతున్నంత కాలం ఈ విధమైన రచనలు ఆవశ్యకత ఉంటుందని భావించవచ్చు. పారిజాతాపరహణము ప్రబంధములోని ప్రత్యేక అంశాల్ని పరిశీలిస్తే ప్రస్తుత సమాజానికి వాటి అవసరం ఎంత వరకు ఉన్నదో పరిశీలించడమే ప్రస్తుత వ్యాస ప్రధానోద్దేశం.

నంది తిమ్మన 'పారిజాతాపరహణము' ప్రబంధాన్ని ప్రారంభిస్తూ శ్రీ వేంకటేశుడు శ్రీ కృష్ణ దేవరాయల్ని కృతార్థుని చెయ్యాలని ఆకాంక్షిస్తూ శివస్తుతిని కూడా కావించాడు. ఆ సందర్భంలో చెప్పిన పద్యం ఈ గ్రంథానికి నాందీ పద్యంలా ఉన్నది.

"పొలతు ల్గొ, గిట గ్రుచ్చి యెత్తి . . . సంధించున్మహైశ్వర్యముల్ (పీఠిక - 2)

- ఈ పద్యంలోని పార్వతి అసూయ సత్యభామ అసూయను తెలియ జేస్తున్నదని భావించవచ్చు. 'తన నీడ దానుగని మౌగ్ధ్యంబొప్ప' అనే పదాలను గమనించినప్పుడు సత్యభామ ఊరకే భ్రమపడి ఈర్ష్యను పొందిందని ఇందులో శ్రీ కృష్ణుని తప్పు ఏమీ లేదనే విషయం స్ఫురిస్తున్నది. సవతుల మీద అసూయ ఉండడం లోక సహజం. ఇతర విషయాలలో ఓర్చుకోవచ్చు గాని తన భర్త మరొక స్త్రీతో చనువుగా ఉండటాన్ని గాని, జీవితాన్ని పంచుకోవడానికి ప్రయత్నించటాన్ని గాని స్త్రీలు సహించరని గ్రహించవచ్చు.

కృతిపతి అయిన శ్రీకృష్ణదేవరాయలకు, కృతి నాయకుడైన శ్రీకృష్ణునకు అభేదాన్ని పాటిస్తూ నంది తిమ్మన మనోహరమైన పద్యాన్ని రచించాడు.

యాదవత్వమున . . . భూ నాయకుండు (పీఠిక 17)

- కథా నాయకుడైన శ్రీకృష్ణునకు కృష్ణ రాయలకు, నాయికయైన సత్యభామకు, తిరుమల దేవికి సామ్యం ఉండే రీతిలో తిమ్మన కథా రచన గావించాడు. ప్రబందాన్ని పుర వర్ణనాదులతో ప్రారంభించే సంప్రదాయాన్ని మాని రుక్మిణీ సత్యభామల వర్ణనలతో ప్రారంభించాడు. 'పారిజాతాపహరణము' ఇతివృత్తాన్ని ఈ విధంగా గమనించవచ్చు. శ్రీకృష్ణుడు నరకాసురుని జయించి అతని బంధంలో ఉన్న పదహారు వేల మంది స్త్రీలను నారదుని ఆజ్ఞను అనుసరించి పెళ్ళి చేసుకొన్నాడు. అంతకు ముందే ఉన్న అష్ట మహిషులతో, పదహారు వేలమంది స్త్రీ రత్నాలతో విహరిస్తూ అందరినీ అన్నివేళలా, అన్ని విధాలుగా శ్రీకృష్ణుడు సంతృప్తి పరుస్తూ తన చాతుర్యాన్ని ప్రకటిస్తున్నాడు.

ఒకనాడు శ్రీకృష్ణుడు రుక్మిణీ మందిరంలో ఉండగా నారదుడు అక్కడకు వచ్చి పారిజాత పుష్పాన్ని శ్రీకృష్ణునకిచ్చాడు. శ్రీకృష్ణుడు దాన్ని రుక్మిణికి ఇస్తూ సత్యభామ ఏమనుకొంటుందో అని సంశయించాడు. పారిజాతాన్ని శ్రీకృష్ణుడు రుక్మిణికి ఇచ్చిన సంగతి తెలుసుకొన్న సత్యభామ మిక్కిలి కోపించింది. కోప గృహంలో ప్రవేశించింది. శ్రీకృష్ణుడు సత్యభామ దగ్గరకు వెళ్ళి బ్రతిమాలి ఆమెను ఓదార్చి పారిజాత వృక్షాన్ని తెచ్చి ఇస్తానని ప్రతిజ్ఞ చేశాడు.

సత్యభామ సౌధంలో శ్రీకృష్ణుడు ఉన్నప్పుడు నారదుడు రాగా సత్యాకృష్ణులు ఆయనను సత్కరిస్తారు. నారదుడు ఆశీర్వదిస్తాడు. అతిథి కుండలాలను నరకాసురుని నుండి గ్రహించిన శ్రీకృష్ణుడు వాటిని అతిథికి తెచ్చి ఇస్తానని ఇంద్రునితో చెప్పుమని నారదునితో పలుకుతాడు.

గరుత్మంతుని మీద ప్రయాణించి శ్రీకృష్ణుడు సత్యభామ ఇంద్ర లోకానికి చేరుకోగా ఇంద్రుడు సాదర స్వాగతం పలికి ఆతిథ్యమిచ్చాడు. కృష్ణుడు అతిథికి కుండలాలను ఇచ్చాడు. సత్యా కృష్ణులు వన విహారం పూర్తి చేసి వైజయంతమనే మేడలో రాత్రి గడుపుతారు. శ్రీకృష్ణుడు పారిజాతాన్ని పెకలించుకొని వెళుతున్న విషయాన్ని తెలుసుకొన్న ఇంద్రుడు అడ్డగించి యుద్ధానికి దిగుతాడు. శ్రీకృష్ణుని ధాటికి తట్టుకోలేక క్షమించుమని వేడుకొంటూ పారిజాతాన్ని తీసుకొనివెళ్ళమంటాడు. శ్రీకృష్ణుడు దాన్ని తెచ్చి సత్యభామ పెరటిలో ఉంచుతాడు. ఆ తర్వాత నారదుడు వచ్చి సత్యభామను పుణ్యక వ్రతం చేయమని ప్రోత్సహించడంతో ఆమె ఆ వ్రతాన్ని శాస్త్రోక్తంగా ఆచరిస్తుంది. నారదుడు శ్రీకృష్ణుని స్తుతించడంతో పారిజాతా పహరణం ముగుస్తుంది.

రుక్మిణీ సత్యభామలకు పరస్పరం స్పర్ధలు కలిగిన విషయాన్ని నంది తిమ్మన కథా ప్రారంభంలో తెలిపాడు. సవతులకు మాత్సర్యం సహజమనే లోక సాధారణమైన విషయాన్ని కవి ఇక్కడ ధ్వనింపజేస్తున్నాడు.

కులమును . . . వారి కెంతయున్ (1 - 42)

- శ్రీకృష్ణుడు రుక్మిణీ సత్యభామలిద్దరినీ మిక్కిలిగా ఆదరించడం వల్ల వీరికే రవరవలు కలిగాయని మిగిలిన

భార్యలకు కలిగే ప్రసక్తి లేకుండా పోయిందని ఈ పద్యం ద్వారా గమనించవచ్చు. మగువలకు మగనికూరిమి వాంఛనీయమని చెప్పవచ్చు. సౌందర్యంతో పాటు మగని కూరిమి కూడా ఉన్న వనిత గర్వించకుండా ఉంటుందా? కాబట్టి స్త్రీ సహజమైన ఈర్ష్యతో రుక్మిణీ సత్యభామలు పరస్పరం స్పర్ధలు పూనినట్లు తెలుసుకోవచ్చు.

శ్రీకృష్ణుడు రుక్మిణీ మందిరంలో ఉన్నప్పుడు నారదుడు రాగా ఆయనకు ఎదురేగి, నమస్కరించి రుక్మిణీ సమేతంగా అతిథి సత్కార్యాలు కావించాడు శ్రీకృష్ణుడు. అతిథికి ఎదురేగి గౌరవించడం ఉత్తమ గృహస్థుని లక్షణం. ప్రబంధ కాలంలోనే కాదు ఈనాటికీ ఇంటికి వచ్చిన అతిథిని గౌరవించవలసిన బాధ్యత గృహస్థునిదే. 'అతిథి దేవోభవ' అనే సూక్తికి అనుగుణంగా అతిథిని భగవంతునితో సమానంగా భావించి పూజించాలి అనే విషయాన్ని కవి ఈ సందర్భంలో భంగ్యంతరంగా తెలియజేస్తున్నాడు. నారదుని రాక వల్ల శ్రీకృష్ణుడు తాను కృతార్థుడనయ్యానని చెప్పడంలో అతిథి పట్ల గృహస్థుడు ప్రకటించే వినయం స్పష్టమవుతున్నది. మనుచరిత్రలో సిద్ధుని ప్రవరుడు సత్కరించే సన్నివేశం ఇక్కడ స్ఫురించక మానదు.

నారదుడు శ్రీకృష్ణునకిచ్చిన పారిజాత పుష్పాన్ని నారదుని కనుసన్నల మేరకు శ్రీకృష్ణుడు రుక్మిణికి ఇవ్వగా దాని మహిమను నారదుడు రుక్మిణికి తెలియజేశాడు.

"పరిమళమము సెడదు, వాడదు, పరువము దప్పదు పరాగభర భరితంబై

నిరతము జకదేకమనోహరమగు నీ కుసుమ రాజమంబుజ వదనా !" (1 - 59)

కలహ భోజనుడైన నారదుడు మిగిలిన కాంతలకు ఈర్ష్యను పుట్టించడానికే ఈ రకంగా ప్రసంగించాడని చెప్పవచ్చు. ఆ పుష్పాన్ని ధరించడం వల్ల ఆమె జగదేక సుందరి అవుతుందని నారదుని పలుకుల సారాంశం. ఇంకా పారిజాత కుసుమ మాహాత్మ్యాన్ని . . .

అలినీలాలక! . . . ఇచ్ఛాగతిన్ (1 - 60)

- అని తెలియజేశాడు. దేవముని రుక్మిణితో ఈ విధంగా పలకడం సముచితం కాదని కొందరు భావించారు. కానీ ఇతర వనితలకు అసూయను పుట్టించడానికి నారదుడు చేసిన ఈ ప్రసంగం సముచితమేనని మరి కొందరు సమర్థించారు.

పారిజాత పుష్పాన్ని ధరించడం వల్ల రుక్మిణికి ప్రాధాన్యం కలుగుతుందని చెబుతూ

అలరుంబోడుల లోపల . . . తామరసాక్షి! (1 - 64)

అని పలుకుతాడు. దీన్ని బట్టి ఇతర వనితల కంటె రుక్మిణీ ఆధిక్యాన్ని కలిగి ఉంటుందని గ్రహించవచ్చు.

రుక్మిణి వైభవాన్ని గమనించిన చెలికత్తెలు సత్యభామకు తెలియజేసినప్పుడు ఆమె తప్పక బాధ పడుతుందని నారదుడు చెప్పాడు. శ్రీకృష్ణునకు ఎంతో మంది భార్యలుండగా ఒక్క సత్యభామ విషయాన్నే నారదుడు ప్రస్తావించడంలో రుక్మిణీ సత్యభామలకున్న రవరవలను అధికం చేసే ఉద్దేశం ఉన్నట్లు గుర్తించవచ్చు. అంతేగాక సత్యభామ తత్త్వాన్ని వివరిస్తూ ఆమె తనకంటె మించిన వారు లేరని ప్రవర్తిస్తుందని నారదుని భావం. అందుకే

"చక్కని దాననంచు . . . విన్నవించినన్ (1 - 66)

- అని పలికాడు. 'బోటులు విన్నవించినన్' అని నారదుడు పలకడంలో, 'బోటులు విన్నవించడానికే' ఆముని ఆ విధంగా పలికినట్లు భావించవచ్చు.

నారదుడు పలికిన పలుకుల్ని, శ్రీకృష్ణుడు రుక్మిణికి పారిజాత పుష్పాన్ని ఇచ్చిన తీరును సత్యభామ

చెలికత్తె పూసగుచ్చినట్లు ఆమెకు వివరించింది. అక్కడి దృశ్యాన్ని గమనించిన ఎవరికైనా కోపం తప్పకుండా వస్తుందని చెలికత్తె పలికిన వెంటనే సత్యభామ తీరు మారిపోయింది. ఆ విషయాన్ని కవి మనోహరంగా వర్ణించాడు.

"అనవిని వ్రేటువడ్డ యురగాంగనయుంబలె నేయివోయభ

గ్గన దరికొన్న భీషణహుతాశన కీలయనంగ లేచి, హె

చ్చిన కనుదోయి కెంపు తన చెక్కుల, గుంకుమ పత్ర భంగసం

జనిత నవీన కాంతి వెదజల్లగ గద్గద భిన్న ఖంఠియై" (1 - 82)

- నారదుని ప్రసంగం, శ్రీకృష్ణుని చేష్టలు, రుక్మిణి నటనలు సత్యభామకు కోపాన్ని కలిగించాయి. అందుకే ఆమె దెబ్బతిన్న ఆడుపాములాగా, నేయిపోసినప్పుడు భగ్గున మండుతున్న జ్వాలలాగా ఉన్నదని చెప్పడంలో ఆమె కోపాతిశయం స్పష్టమవుతున్నది.

నారదుడిచ్చిన పుష్పాన్ని శ్రీకృష్ణుడు రుక్మిణికి ఇస్తే ఇవ్వవచ్చు గాని అక్కడ తనను గూర్చి నారదుడు పలికిన పలుకులను సత్యభామ తట్టుకోలేకపోయింది. తనకు అన్ని విషయాల్లోను పోటిగా నిలిచే రుక్మిణికి పుష్పం దక్కడంలో సత్యభామకు కలిగిన ఈర్ష్య కంటే ఆమె ముందు నారదుడు తనను తక్కువ చేసి మాట్లాడడం సత్యభామ సహించలేకపోయింది. "మొగుడు కొట్టినందుకు కాదు, తోడి కోడలు తొంగి చూసినందుకు" అన్న సామెతకనుగుణంగా రుక్మిణికి పుష్పం దక్కినందుకు కాదు, ఆమె ముందు తనను తక్కువచేసి మాట్లాడినందుకు సత్యభామ ఓర్చుకోలేక పోయింది. ఇలాంటి స్త్రీ సహజ లక్షణం సర్వ కాలాల్లోను ఉండేదే. అందుకే పారిజాతాపహరణం లోని అనేక విషయాలు ఆనాటి సమాజానికే కాకుండా సర్వ కాలాలకూ సమన్వయిస్తాయని చెప్పవచ్చు.

శ్రీ కృష్ణుని ప్రవర్తనను, నారదుని మాటల తీరును చెలికత్తె చెప్పినందుకు పురుష జాతి మీదే సత్యభామకు కోపం కలిగింది. ఒకరిద్దరు తప్పు చేశారని భావించినప్పుడు ఆ జాతినే నిందించడం ద్వారా తమ కోపాన్ని తగ్గించుకొన్నామని కొందరు భావిస్తారు. ఈ మనస్తత్వానికి అనుగుణంగానే సత్యభామ

"శరదంబుదచలచిత్తులు

పురుషులె పో! వారినమ్మ బోలునె చెలియా!" (1 - 87) అని పలికింది.

శరత్కాల మేఘాల్లో, సంచరించే మనసులు కలిగినవారు పురుషులని, పురుషుల తత్వాలను సత్యభామ దుయ్యబట్టింది.

నన్నయ భారతంలో దుష్యంతుడు తన తప్పును కప్పిపుచ్చుకోవడానికి స్త్రీ జాతిని కించపరుస్తూ శకుంతలతో

"మానిను లసత్య వచనలు

నానిట్టు లసత్య భాషణంబుచితంబే!" అన్న విషయం ఇక్కడ స్ఫురణకు రాకమానదు.

అనుకూలుడైన భర్త దొరకడం పూర్వ జన్మ సుకృతమని సత్యభామ చెలికత్తెతో చెప్పింది. మదికి నచ్చిన భర్త లభించినప్పుడే భార్య ప్రశస్తిని పొందగలుగుతుంది. అలాగే భర్త మదిలో మెదిలే భార్య లభించినప్పుడే అతని జీవితం సార్థకమవుతుందనే విషయాన్ని కూడా మనం మరువకూడదు. ఈ సందర్భంలో సత్యభామ చెలికత్తెతో పలికిన పలుకు సర్వ కాలాలకు, సర్వ జనులకూ వర్తిస్తాయని చెప్పవచ్చు. పతి ప్రాశస్త్యాన్ని వివరిస్తూ

"పతి ప్రాణసదృశ బంధువు, పతి దైవంబేడు గడయు బతిసతులకు న

ప్పతియ కడు మేర దప్పిన, గతి కులకాంతలకు వేఱు గలదే చెపుమా!" (1- 96) అని పలికింది.

- సతికి సర్వస్వం అయిన పతి హద్దు మీరి ప్రవర్తిస్తే కులకాంతలకు వేఱొక గతి లేదనడంలో ఉత్తముడైన పతి సంసార జీవనంలో ఎంత ముఖ్యుడో స్పష్టమవుతుంది. ఇది ఆనాడే కాదు, ఈనాడూ మనం గుర్తించవలసిన అంశం. ఏ కాలంలో అయినా సంసారం సజావుగా సాగిపోవాలంటే ఉత్తముడైన పతి, ఉత్తమురాలైన సతి అవసరమని గుర్తించాలి.

స్త్రీ స్వభావ చిత్రణను, స్త్రీల తత్త్వాన్ని తెలియజేస్తూ

"ధనమిచ్చి పుచ్చుకొన్నను మనమున నోర్వంగ వచ్చు; మగడింతులకున్

జనవిచ్చి పుచ్చుకొన్నను మనవచ్చునె యింకనేటి మాటలు చెలియా!" (1 - 97)

- అని సత్యభామ పలకడంలో ఇతర స్త్రీల పట్ల చనవుతో తన భర్త ప్రవర్తిస్తే భార్య తట్టుకోలేదని స్పష్టమవుతుంది. ధనం కంటే పతి ప్రేమ, ఆదరణ అధికమనే విషయాన్ని సత్యభామ పలుకుల ద్వారా గుర్తించవచ్చు. సర్వ కాలాలకు నిలిచే, వర్తించే నీతి ప్రబోధం ఇది.

శ్రీకృష్ణుడు రుక్మిణి పట్ల చనవుగా, ప్రేమగా ఉండడాన్ని సహించలేని సత్యభామ కోపాతిశయంతో కోప గృహంలోనికి ప్రవేశించింది. స్త్రీలకు కోపం కలగడం సహజమే. అయినా కోప గృహంలో ప్రవేశించడం రాజ కాంత విషయంలో మాత్రమే జరుగుతుందని భావించవచ్చు. అందుకే సత్యభామ ఆభరణాలను ధరించకుండా మాసిన చీరతో కోప గృహంలో ప్రవేశించిందని కవి వర్ణించాడు.

భార్య అలిగినప్పుడు భర్త ఓదార్చడం సహజం. కోపాన్ని తగ్గించడానికి ఆమెకు అనుకూలమైన ప్రసంగం చేస్తాడు. ఒక సాధారణ కుటుంబి చేసే ప్రయత్నాన్నే ఈ ప్రబంధంలో శ్రీకృష్ణుడు చేశాడు. సత్యభామ దగ్గరకు వెళ్ళి ఆమె తాపాన్ని తొలగించడానికి వినన కఱ్ఱతో వీచాడు. ఆమె కోపం అధికమైంది. మాటలు కలపడానికి శ్రీకృష్ణుడు ప్రయత్నించాడు. ప్రేమతో ఆమె పాదాలకు మొక్కాడు. కామ శాస్త్ర పద్ధతిలో, అలంకార శాస్త్ర సరణిలో నాయకుడు నాయిక కాలికి మొక్కడం నింద్యం కాదని స్పష్టమవుతున్నది.

శ్రీకృష్ణుడు సత్యభామ పాదాలకు మొక్కినప్పుడు సత్యభామ ప్రవర్తించిన తీరును కవి సహృదయ రంజకంగా రచించాడు.

"జలజాతాసన వాసవాది సుర పూజాభాజనంబైతన

ర్చులతాంతాయుధు కన్నతండ్రి శిరమచ్చోవామపాదంబునం

దొలగం ద్రోచెలతాంగి, యట్లయగు, నాథుల్నేరముల్సేయబే

రలుకం జెందిన యట్టి కాంతలుచిత వ్యాపారముల్నేర్తురే" (1 - 121)

